ప్రతి అక్షరం ప్రజాహితం


RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -91 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం 12 జనవరి 2025

# రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ విప్లవం



**కాలుష్య రహిత వాతావరణం ఏర్పాటు**

**గ్రీన్ ఎనర్జీ ద్వారా రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు**

**హరిత ఇంధన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్**

**మీడియాతో ఇష్టాగోష్టిలో చంద్రబాబు నాయుడు**

అమరావతి,జనవరి11ఆంధ్ర ప్రగతి : రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ విప్లవం రానుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విద్యుత్ రంగంలో ఇదో విప్లవానికి నాంది కానుందని అన్నారు. రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు గ్రీన్ ఎనర్జీ రూపంలో రానున్నాయని తెలిపారు. అనకాపల్లి జిల్లా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ తయారవుతుందని అన్నారు. మిగిలిన ప్రాంతాల్లో తయారయ్యే సౌర, పవన, పనీపడ్ స్టోరేజ్ విద్యుత్‌ను పూడిమాడకకు తెస్తే వాటి ద్వారా హెడ్రోజన్ ఉత్పత్తి అవుతుందని చెప్పారు.మిగతాది 2లో...

# పోలవరం సందర్శించిన పార్లమెంట్ కమిటీ

**ప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత వైకాపాకు లేదన్న మంత్రి**



ఏలూరు,జనవరి11ఆంధ్ర ప్రగతి పోలవరం ప్రాజెక్ట్‌ను రాజీవ్ ప్రతాప్ రూఢ నేతృత్వంలోని 30 మంది పార్లమెంటరీ కమిటీ సభ్యుల బందం శనివారం సందర్శించింది. వారితో పాటు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ ఈ నెలలో డయాఫ్రమ్ వాల్ కాంక్రీట్ పనులు మొదలుపెడతామని.. 2027 సెప్టెంబర్ కల్లా ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం పోలవరంను 20 ఏళు వెనక్కి తీసుకెళ్లిందని విమర్శించారు.మిగతాది 2లో...

# త్వరలో వాట్సప్ ద్వారా ప్రభుత్వ సేవలు




**: ఏపీ సీఎస్ విజయానంద్**

**ఆర్టీజీఎస్ కేంద్రాన్ని సందర్శించిన సీఎస్ విజయానంద్**

**ప్రభుత్వ శాఖలకు ఆర్టీజీఎస్ సాంకేతిక సహకారం**

**సీఎం ఆశయాలకనుగుణంగా పనిచేయాలన్న సీఎస్ విజయానంద్**




# అటవీ,రెవెన్యూ శాఖల మధ్య భూసమస్యలపై దృష్టి

గ్రీన్‌కో ప్రాజెక్టుతో తీరనున్న విద్యుత్ సమస్య

పిన్నాపురం ప్రాజెక్టు ఏర్పాటుతో పర్యాటక అభివృద్ధి

ప్రత్యక్షంగా 10వేలమందికి..పరోక్షంగా 40వేలమందికి ఉపాధి

ఐటి తరవాత గ్రీన్ ఎనర్జీపై సిఎం చంద్రబాబు దృష్టి

ప్రాజెక్ట్ ప్రాంతాన్ని సందర్శించిన డిప్యూటి సిఎం పవన్

శనివారం కర్నూలు జిల్లాలోని గ్రీన్ కో ప్రాజెక్టును పవన్ కల్యాణ్ సందర్శించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కర్నూలు జిల్లాలో పర్యటించారు. పిన్నాపురం వద్ద ఏర్పాటైన అతిపెద్ద గ్రీన్‌కో సోలార్ పార్క్, పంప్ స్టోరేజ్ ప్రాజెక్టు సైట్‌ను ఏరియల్ వ్యూ ద్వారా అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం రోడ్డు మార్గంలో ప్రాజెక్టును సందర్శించారు.





మిగతా 2లో



# రూ.6,700 కోట్ల బకాయిల విడుదలకు సీఎం ఆమోదం

**: మంత్రి పయ్యావుల**

**సంక్రాంతి నేపథ్యంలో అత్యవసరంగా ఆర్థిక శాఖ సమీక్ష నిర్వహించిన చంద్రబాబు**

**హుటాహుటీన అనంతపురం నుంచి విజయవాడ వచ్చిన ఆర్థికమంత్రి పయ్యావుల**

**బిల్లుల స్టేటస్ ను సీఎంకు వివరించిన మంత్రి**

అమరావతి,జనవరి11ఆంధ్ర ప్రగతి :ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ వర్గాలకు గుడ్ న్యూస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. విద్యార్థులు, పోలీసులు, ఉద్యోగులు, చిరు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులు జరపాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. చంద్రబాబు సంక్రాంతి నేపథ్యంలో అత్యవసరంగా ఆర్థిక శాఖ సమీక్ష నిర్వహించారు.

# వైఎస్ అభిషేక్ రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించిన జగన్

తీవ్ర అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన వైఎస్ అభిషేక్ రెడ్డి పులివెందులలో అంత్యక్రియలు




# కేబినెట్ ర్యాంక్ ఉన్నవారి జీతభత్యాలు పెంపునకు ప్రభుత్వ నిర్ణయం

**వచ్చే నెల నుంచి వారికి రూ. 2 లక్షల జీతం**

**అలవెన్స్ ఇతర సౌకర్యాల కోసం మరో రూ. 2.50 లక్షలు చెల్లించేందుకు సర్కార్ నిర్ణయం**

**దీంతో కేబినెట్ హెూదాలో ఉన్నవారికి నెలకు అందనున్న మొత్తం రూ. 4.50 లక్షలు**

2లో

# రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ విప్లవం

**(మొదటి పేజీ తరువాయి)**

ఉత్పత్తయ్యే హైడ్రోజన్‌తో ఎరువులు, రసాయనాలు తయారవుతాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం మీడియాతో ఇష్టాగోష్టి సందర్భంగా హరిత ఇంధనం ద్వారా తయారయ్యే వీటికి విదేశాల్లో మంచి డిమాండ్ ఉందని దీంతో ఎగుమతులు పెరిగి మనకు లాభం వస్తుందని చెప్పారు. అల్యూమినియం, ఉక్కు ఉత్పత్తికి హైడ్రోజన్ వాడితే వేడి బాగా తగ్గుతుందని తెలిపారు. ఎన్టీపీసీలో బొగ్గు మండించటం ద్వారా వచ్చే కార్బన్ డైయాక్సైడ్‌ని పూడిమడక తెచ్చి హైడ్రోజన్ ఉత్పత్తికి వాడితే కాలుష్యం తగ్గుతుందన్నారు. గ్రీన్ కో కంపెనీ కాకినాడలో నాగార్జున ఫెర్టిలైజర్స్‌ను టెకోవర్ చేసి గ్రీన్ ఆమోనియా తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తారని చెప్పారు. ఈ ఎ÷-లాంట్ మీద రూ.25వేలకోట్ల పెట్టుబడులు పెడుతున్నారన్నారు. కాకినాడ పోర్టు ద్వారా ఎగుమతులు జరుగుతాయని చెప్పారు. రిలయన్స్ కంపెనీ బయో కంప్రెస్డ్ గ్యాస్ తయారీకి 500కేంద్రాలు పెడుతోందని వివరించారు. ఒక్కో కేంద్రం రూ.130కోట్ల పెట్టుబడి పెడుతున్నారని చెప్పారు. బయోగ్యాస్‌కు ఉపయోగపడే గడ్డి ద్వారా ఇది తయారవుతుందని తెలిపారు. ఈ గడ్డి పెంచటానికి ఎకరాకు రూ.30వేల కౌలు రైతులకు రిలయన్స్ చెల్లిస్తుందన్నారు. ఈ కేంద్రాల వల్ల ఉద్యోగాలు వచ్చి, గ్యాస్ ఉత్పత్తిలో వచ్చే వ్యర్థాలు భూసారం పెంచేందుకు ఎరువు గానూ ఉపయోగపడుతుందని చెప్పారు. బెంగుళూరుకు చెందిన ఓ సంస్థ స్వాపింగ్ బ్యాటరీలు మోడల్‌ను కుప్పంకి తెచ్చిందన్నారు. కుప్పంలో సూర్యఘర్ అమల్లో ఉన్న ఇళ్లకు స్వాపింగ్ బ్యాటరీలు ఛార్జింగ్ చేసుకునేందుకు ఇంటి యజమానికి డబ్బులు చెల్లిస్తుందని అన్నారు. ఇది కుప్పం సూర్యఘర్ ఇంటి వాసులకు అదనపు ఆదాయం కానుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'ఈ కేంద్రాల వల్ల ఉద్యోగాలు వచ్చి, గ్యాస్ ఉత్పత్తిలో వచ్చే వ్యర్థాలు భూసారం పెంచేందుకు ఎరువు గానూ ఉపయోగపడుతుంది. బెంగుళూరుకు చెందిన ఓ సంస్థ స్వాపింగ్ బ్యాటరీలు మోడల్‌ని కుప్పంకి తెచ్చింది. కుప్పంలో సూర్యఘర్ అమల్లో ఉన్న ఇళ్లకు స్వాపింగ్ బ్యాటరీలు ఛార్జింగ్ చేసుకునేందుకు ఇంటి యజమానికి డబ్బులు చెల్లిస్తుంది. ఇది కుప్పం సూర్యఘర్ ఇంటి వాసులకు అదనపు ఆదాయం కానుంది. సౌర విద్యుత్ ఉత్పత్తిపై కొత్త ఆలోచనలు చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీలకు ప్రస్తుతం సౌర ఫలకాల ఏర్పాటు ఉచితంగా పెడుతున్నాం. మిగిలిన వారికి కూడా సౌర ఫలకాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వ రాయితీ పోను మిగిలిన ఫలకాలను రాష్ట్ర ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుంది. ప్రభుత్వ పెట్టుబడి తిరిగి వచ్చే వరకూ కొంత మొత్తం విద్యుత్ వెనక్కి తీసుకుంటాం. ప్రభుత్వ పెట్టుబడి తిరిగి వచ్చాక యూనిట్ మొత్తం ఇంటి యజమానికి అప్పగిస్తాం. కుప్పంలో కొంతమందికి మానసిక ఎదుగుదల సమస్యలు, వినికిడి, మాటలు రాని సమస్యలు ఉన్నాయి. పిల్లల్లో సృజనాత్మకత పెంచటానికి యాప్‌ల సాయంతో శిక్షణ ఇస్తున్నారు. ఇది సత్ఫలితాలు ఇస్తున్నందున రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి తెస్తాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

## వైఎస్ అభిషేక్ రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించిన జగన్

**జనవరి11**ఆంధ్ర ప్రగతి :

వైసీపీ అధినేత జగన్ బంధువు వైఎస్ అభిషేక్ రెడ్డి తీవ్ర అనారోగ్యంతో మరణించిన సంగతి తెలిసిందే. చికిత్స పొందుతూ హైదరాబాదులోని ఏఐజీ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ఇవాళ పులివెందులలో అంత్యక్రియల జరగనున్నాయి. ఈ ఉదయం పులివెందుల చేరుకున్న జగన్, వైఎస్ భారతి దంపతులు అభిషేక్ రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అభిషేక్ రెడ్డి కుటుంబ సభ్యులను జగన్ ఓదార్చారు. వైఎస్ అభిషేక్ రెడ్డి... జగన్ కు సోదరుడి వరుస అవుతారు. అభిషేక్ రెడ్డి వైసీపీ వైద్య విభాగానికి రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నారు. ఆయన విశాఖలో వైద్య విద్యను అభ్యసించారు. పులివెందుల నియోజకవర్గంలో వైసీపీ కార్యకలాపాలను అభిషేక్ రెడ్డి సమన్వయం చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో పులివెందుల నియోజకవర్గంలో క్రియాశీలకంగా వ్యవహరించారు.


## కేబినెట్ ర్యాంక్ ఉన్నవారి జీతభత్యాలు పెంపునకు ప్రభుత్వ నిర్ణయం

**(మొదటి పేజీ తరువాయి)**

కేబినెట్ ర్యాంక్ ఉన్నవారి జీతభత్యాలను పెంచాలని నిర్ణయించింది. వచ్చే నెల నుంచి వారికి ప్రభుత్వం నుంచి రూ. 2 లక్షల జీతం అందనుంది.వేతనంతో పాటు ఆఫీస్ ఫర్నీచర్ ఏర్పాటుకు వన్ టైమ్ గ్రాంట్‌ను కూడా విడుదల చేయనుంది. అలాగే వ్యక్తిగత సహాయ సిబ్బందిని నియమించుకునేందుకు అలవెన్స్ ఇతర సౌకర్యాల కోసం మరో రూ. 2.50 లక్షలు చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో కేబినెట్ హోదాలో ఉన్నవారికి నెలకు మొత్తం రూ. 4.50లక్షలు అందనున్నాయి. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల కేబినెట్ ర్యాంక్ ఉన్నవారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పదిలక్షలు వెచ్చించి పుస్తకాలు కొనుగోలు

### పుస్తక ప్రదర్శనలో పలురకాల పుస్తకాలు సేకరించిన పవన్



విజయవాడ,,**జనవరి11**ఆంధ్ర ప్రగతి :: విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం సందర్శించిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ దాదాపు పదిలక్షల విలువ చేసే పుస్తకాలు కొనుగోలు చేశారు. అందులో తెలుగులోకి అనువదించిన ఖురాన్ కూడా ఉండడం విశేషం. ఈ నెల 2వ తేదీన బుక్ ఫెస్టివల్ ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభించారు. ఈ పుస్తక మహోత్సవం 12తో ముగియనుంది. పుస్తక మహోత్సవం ప్రతి రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగుతుంది. మూడున్నర దశాబ్దాలుగా విజయవాడలో ఏటా పుస్తక మహోత్సవం నిర్వహిస్తోన్నారు. అయితే.. ఈ రోజు ఉదయం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుస్తక మహోత్సవాన్ని ప్రత్యేకంగా సందర్శించారు. తన కోసం ప్రత్యేకంగా ఉదయం పూట రెండు గంటలు స్టాల్స్ ఓపెన్ చేయాలని పవన్ విజ్ఞప్తి చేయడంతో నిర్వాహకులు అంగీకరించారు. కల్యాణి పబ్లికేషన్స్, తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ సహా మరికొన్ని స్టాళ్లను పవన్ సందర్శించారు.. అనంతరం.. 6, 9 తరగతులు పుస్తకాలు, డిక్షనరీ, ఎకనామిక్స్,్ర÷నాన్స్ పుస్తకాలతో పాటుగా తెలుగులో అనువదించిన ఖురాన్ గ్రంథంతో పాటు చాలా పుస్తకాలను కొనుగోలు చేశారు. రూ.10 లక్షలు విలువ చేసే పుస్తకాలను ఆయన కొనుగోలు చేయడం విశేషం. పవన్ కళ్యాణ్ తన సొంత నియోజకవర్గమైన పిఠాపురంలో యువత కోసం ఓ మంచి లైబ్రరీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. అందు కోసమే ఇన్ని డబ్బులు వెచ్చించి మరీ భారీగా పుస్తకాలు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. తనకు జీవితంలో నిలబడే ధైర్యాన్నిచ్చింది పుస్తకాలే అని ఈ పుస్తకమహోత్సవాన్ని ప్రారంభించిన సందర్భంగా పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించిన విషయం విదితమే.. తన తల్లిదండ్రుల వల్ల పుస్తక పఠనం అలవాటైందని, రూ.కోటి ఇవ్వడానికి ఆలోచించను గానీ పుస్తకం ఇచ్చేందుకు ఆలోచిస్తానని చెప్పుకొచ్చారు.

## రూ.6,700 కోట్ల బకాయిల విడుదలకు సీఎం ఆమోదం

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ కీలక సమావేశం కోసం రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ హుటాహుటిన అనంతపురం నుంచి విజయవాడకు చేరుకున్నారు. పెండింగ్ బిల్లుల స్టేటస్ ను మంత్రి పయ్యావుల సీఎం చంద్రబాబుకు వివరించారు. ఉన్న నిధులను బిల్లుల రూపంలో చెల్లించేస్తే... ఇబ్బందులు వస్తాయని అధికారులు చెప్పారని, అయినప్పటికీ చంద్రబాబు బకాయిలు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నారని, మొత్తంగా రూ. 6700 కోట్ల విడుదలకు ఆదేశించారని పయ్యావుల వెల్లడించారు.
"వివిధ వర్గాలకు చెల్లించాల్సిన రూ. 6,700కోట్ల రూపాయల నిధుల విడుదలకు సీఎం ఆమోదం తెలిపారు. సంక్రా%శీ%తి కానుకగా విద్యార్థులు, పోలీసులు, ఉద్యోగులు, చిరు కాంట్రాక్టర్లకు ఈ మొత్తం బకాయిలు చెల్లిస్తున్నాం. ఉద్యోగులకు జీపీఎఫ్ కింద రూ.519 కోట్లు, పోలీసులకు సరెండర్ లీవ్ బకాయిల్లో ఒక ఇన్ స్టాల్ మెంట్ కింద రూ. 214 కోట్లు, సీపీఎస్ కు సంబంధించిన రూ. 300 కోట్లు, టీడీఎస్ కింద రూ. 265 కోట్లు చెల్లిస్తున్నాం. ఉద్యోగులకు మొత్తంగా రూ. 1,300 కోట్లు విడుదల చేస్తున్నాం. ఆరున్నర లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.788 కోట్లు విడుదల చేస్తున్నాం. చిరు కాంట్రాక్టర్లు రూ. 10 లక్షల లోపు బిల్లులు ఉన్న 26 వేల మందికి లబ్ధి చేకూరేలా రూ.586 కోట్లు విడుదల చేస్తున్నాం. అమరావతి రైతులకు కౌలు బకాయిలు రూ. 241 కోట్లు చెల్లిస్తున్నాం. చిరు వ్యాపారులు 6 వేల మందికి లబ్ధి చేకూరేలా రూ. 100 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవకు రూ. 500 కోట్లు, విద్యుత్ శాఖకు రూ. 500 కోట్లు విడుదల చేస్తున్నాం. జగన్ చేసిన రూ. 10 లక్షల కోట్ల అప్పును తీర్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేలా సీఎం ఆలోచనలు ఉన్నాయి. ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూ నడవాల్సిన వ్యవస్థ ఎక్కడా ఆగకుండా జాగ్రత్త పడుతున్నాం. పడిపోయిన రాష్ట్రాన్ని పరుగులు పెట్టించే దిశగా సీఎం పని చేస్తున్నారు" అని పయ్యావుల వివరించారు.

## పోలవరం సందర్శించిన పార్లమెంట్ కమిటీ

**(మొదటి పేజీ తరువాయి)**

టీడీపీ ప్రభుత్వ హయాంలో 18 నెలలు కష్టపడి డయాఫ్రమ్ వాల్‌ను నిర్మిస్తే దాన్ని వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని మండిపడ్డారు. 2017లో పోలవరం నిర్వాసితులకు చంద్రబాబు రూ.800 కోట్ల పరిహారాన్ని అందించారని.. ఇప్పుడు మరో రూ.800 కోట్లకు పైగా నిధులను అందించారని చెప్పారు. . రాజీవ్ ప్రతాప్ రూఢీ నేతృత్వంలోని 30 మంది పార్లమెంటరీ కమిటీ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వాగతం పలికారు. గత టీడీపీ ప్రభుత్వంలో 72 శాతం ప్రాజెక్ట్ పనులు పూర్తి చేశాం, వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ ను 20 ఏళ్ల వెనక్కి తీసుకు పోయింది. 18 నెలలు కష్టపడి డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తే వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని విమర్శించారు.. పోలవరంను విధ్వంసం చేసిన, నిర్వాసితులను నిర్లక్ష్యం చేసిన, డయాఫ్రమ్ వాల్ ను ధ్వంసం చేసిన జగన్ కు, వైసీపీకి పోలవరం పై మాట్లాడే అర్హత లేదన్నారు..ఇక, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఈ జనవరిలో డయాఫ్రమ్ వాల్ కాంక్రీట్ పనులు మొదలు పెడతాం. 2027 సెప్టెంబర్ కల్లా పోలవరం ప్రాజెక్ట్ ను పూర్తి చేయాలని చంద్రబాబు ఇచ్చిన షెడ్యూల్ కు పూర్తి చేసేలా పని చేస్తున్నాం అన్నారు. గత వైసీపీ పాలనలో నిర్వాసితులకు ఒక్క రూపాయి పరిహారం అందలేదు, నిర్వాసితుల కాలనీల నిర్మాణం జరగలేదు.. బిల్లుల చెల్లింపులు జరగలేదని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు..

## త్వరలో వాట్సప్ ద్వారా ప్రభుత్వ సేవలు: ఏపీ సీఎస్

వాట్సప్ ద్వారా త్వరలో 150 రకాల పౌర సేవలు అందుబాటులోకి రానున్నాయని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ తెలిపారు. సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. ప్రభుత్వంలో వివిధ శాఖలు తమ పనితీరు మెరుగుపరచుకోవడానికి వీలుగా ఆర్టీజీఎస్ సాంకేతిక సహకారాన్ని అందించాలని తెలిపారు.
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా ఈ సంస్థ పనిచేసి మెరుగైన ఫలితాలను సాధించాలని సూచించారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో ప్రభుత్వ శాఖలో మెరుగైన ఫలితాలు రాబట్టడానికి అవకాశాలు అపారంగా ఉన్నాయన్నారు. ఇకపైన తానే ఆర్టీజీఎస్ కార్యకలాపాలను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తానని అన్నారు. పౌరులకు ప్రభుత్వ సేవలను పాలనను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు వాట్సప్ గవర్నెన్స్‌ను తీసుకురావాలని సంకల్పించారన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌కు సంబంధించి పనులు ఎంత మేరకు వచ్చాయని ఆయన ఆర్టీజీఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీనిపై ఆర్టీజీఎస్ సీఈఓ దినేష్ కుమార్ స్పందిస్తూ వాట్సప్ గవర్నెన్స్‌కు సంబంధించి అన్ని పనులు దాదాపుగా పూర్తి చేశామన్నారు. దానికి సంబంధించి డెమోను సీఎస్‌కు చూపించారు. 150 రకాల సేవలను ప్రజలకు దీని ద్వారా అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. దాంతో పాటు ప్రజలు తమ ఫిర్యాదులు కూడా వాట్సప్ గవర్నెన్స్ ద్వారా చేసే వీలు కల్పిస్తున్నామని చెప్పారు. వాట్సప్ గవర్నెన్స్ ప్రజలందరికీ సులభంగా అర్థమయ్యేలా ఇంగ్లిష్, తెలుగు రెండు భాషల్లో ఉండేలా చూడాలని సీఎస్ ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వంలోని ప్రతి శాఖతోనూ ఆర్టీజీఎస్ సమన్వయం చేసుకోవాలని సీఎస్ ఆదేశించారు. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న ఇన్నోవేషన్ టెక్నాలజీలను ఆయా శాఖలకు పంపి, ఆర్టీజీఎస్ నుంచి వారు ఇంకా ఏమి కావాలని కోరుకుంటున్నారో వారితో నేరుగా చర్చించి, ఆయా శాఖల అవసరాలకు అనుగుణంగా సాధ్యమైనంతమేర సాంకేతిక సహకారం అందివ్వాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో లోపాలను ఎత్తి చూపడం కాకుండా వాటి పనితీరు మరింత మెరుగవ్వడానికి ఆర్టీజీఎస్ దోహదపడేలా తన సాంకేతిక సదుపాయాలను అందించాలన్నారు. ఆర్టీజీఎస్ నుంచి ప్రతి శాఖకు ఒక ప్రతినిధిని పంపి అక్కడి శాఖాధిపతి, అధికారులతో చర్చించి పౌరులకు అందిస్తున్న సేవలకు సంబంధించి ఆ శాఖ ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటికి సాంకేతిక పరిష్కారాలు కనుగొని ఆయా శాఖల పనితీరు మెరుగవ్వడానికి దోహదపడాలన్నారు. ఈ సమావేశంలో ఆర్టీజీఎస్ డిప్యూటీ సీఈఓ ఎం. మాధురి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అటవీ,రెవెన్యూ శాఖల మధ్య భూసమస్యలపై దృష్టి

### గ్రీన్ కో సోలార్ పార్క్ ను సందర్శించిన డిప్యూటీ సీఎం పవన్.





కర్నూలు,**జనవరి11**ఆంధ్ర ప్రగతి :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రీన్ కో ప్రాజెక్టు కోసం రూ.30 వేల కోట్లు పెట్టుబడులు పెట్టారని, ఇంకా పెడుతూనే ఉన్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. భారతదేశంలో ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటివరకూ రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టారని పవన్ వెల్లడించారు. కర్నూలులో ఏర్పాటు చేసిన గ్రోన్ కో ప్రాజెక్టు ద్వారా 10 వేల మందికి ప్రత్యక్షంగా, 40 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ రంగం తర్వాత గ్రీన్ ఎనర్జీ మీద ఫోకస్ చేస్తున్నారని, అందుకే వ్యవసాయానికి పనికిరాని భూముల్లో ఇలాంటి అద్భుతమైన ప్రాజెక్టు చేపడుతున్నట్లు ఉపముఖ్యమంత్రి చెప్పారు. శనివారం కర్నూలు జిల్లాలోని గ్రీన్ కో ప్రాజెక్టును పవన్ కల్యాణ్ సందర్శించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కర్నూలు జిల్లాలో పర్యటించారు. పిన్నాపురం వద్ద ఏర్పాటైన అతిపెద్ద గ్రీన్‌కో సోలార్ పార్క్, పంప్ స్టోరేజ్ ప్రాజెక్టు సైట్‌ను ఏరియల్ వ్యూ ద్వారా అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం రోడ్డు మార్గంలో ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ప్రాజెక్టుకు సంబంధించి 45 హెక్టార్ల భూమి రెవెన్యూ, అటవీశాఖల మధ్య వివాదంలో ఉందని, దాన్ని పరిష్కరించేందుకే తాను వచ్చినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. ఆఫీసులో కూర్చుని చూడటం వేరని, ఫీల్డ్‌కి వచ్చి నేరుగా చూడటం వేరని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. అందుకే తానే స్వయంగా గ్రీనో కో ప్రాజెక్టు చూసేందుకు వచ్చినట్లు పవన్ చెప్పుకొచ్చారు. గాలి, నీరు, సౌర కాంతితో విద్యుత్ తయారు చేయడంలో ప్రపంచంలోనే ఇది మొదటి అతిపెద్ద ప్రాజెక్టని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఇదో గొప్ప పర్యాటక ప్రాంతం అవుతుందని పవన్ ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రీన్ కో ప్రాజెక్టు కోసం ఇప్పటివరకూ రూ.12 వేల కోట్లు ఖర్చు చేశామని, ఇంకా రూ.10 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఏపీలో మూడో వంతు విద్యుత్ అవసరాలను ఈ ప్రాజెక్టు తీర్చగలదని ఆయన చెప్పారు. ప్రాజెక్టు విషయంలో ఏ వివాదం ఉన్నా.. కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో ప్రభుత్వ భూములు అధికంగా ఉన్నాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆలోచిస్తున్నట్లు ఆయన చెప్పారు. అటవీ భూములు ఎంతమేర అన్యాక్రాంతం అయ్యాయనే దానిపై త్వరలో డ్రైవ్ పెడతామని ఉపముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ఎన్ని ఎకరాల భూములు ఆక్రమణలకు గురయ్యాయి, అలాగే ఇంకా ఎంతమేర మిగిలి ఉన్నాయనే విషయాలను డ్రైవ్ ద్వారా పరిశీలిస్తామని చెప్పారు. ఆ తర్వాత తానే నేరుగా ఫీల్డ్‌లోకి దిగనున్నట్లు పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. కేంద్రం అనుమతితో 365 హెక్టార్ల అటవీ భూమిని సంస్థ కొనుగోలు చేసింది. అందుకు నెల్లూరులో రూ. 36 కోట్ల విలువైన భూమిని సంస్థ ప్రభుత్వానికి ఇచ్చింది. ఫారెస్టు, రెవెన్యూ మధ్య 45 హెక్టార్ల భూమి వివాదంలో ఉంది. 11.49 ఎకరాలు రైతుల నుంచి గ్రీన్‌కో కంపెనీ తీసుకుంది. గ్రీన్‌కో కంపెనీకి అంతర్జాతీయంగా మంచి పేరుంది. దేశంలో రూ.లక్షన్నర కోట్ల పెట్టుబడి పెడుతోంది. మన రాష్ట్రంలో రూ.35వేల కోట్ల పెట్టుబడి పెడుతున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. మొత్తం 2,800 ఎకరాల్లో నిర్మిస్తోన్న ప్రాజెక్టు ఇది. ఇలాంటి సమీకృత ప్రాజెక్టు దేశంలో మరోచోట లేదు. ఈ భూమిపై రెవెన్యూ, అటవీశాఖ మధ్య చిన్న వివాదం వచ్చింది. వివాదం పరిష్కరించాలని కేంద్రానికి విన్నవించాం అని అన్నారు. ఇంత భారీ ప్రాజెక్టును నిర్మిస్తున్నారంటే చాలా ఆనందంగా ఉంది. సీఎస్ఆర్ కింద పలు కార్యక్రమాలు చేయాలని కోరుతున్నా. పాఠశాలలు, సేంద్రియ సాగు, గోవుల సంతతి పెంచేలా చూడాలి. 50వేల మందికి ఉపాధి కల్పిస్తున్న గ్రీన్ కో కంపెనీకి ధన్యవాదాలు' అని పవన్ కల్యాణ్ తెలిపారు.

# జాతిని జాగృతం చేసిన స్వామి వివేకానంద



భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి స్వామి వివేకానంది. ఆయన ఎప్పుడూ యువతను మేల్కొల్పుతూనే ఉంటారు. ముఖ్యంగా యువతకోసం ఆయన ఎంతో తపించారు. భారతదేశ భవిష్యత్తుని మార్చగలిగేది యువతేనని. యువత ఒక మంచి ఆశయంతో ముందుకు వెళ్లాలని ఆయన అనేవారు. అందుకే 'డబ్బు లేని వాడు కాదు జీవితంలో ఒక ఆశయం అంటూ లేని వాడు అసలైన పేదవాడు అంటారు'వివేకానంద. ఆయన ఎప్పుడు కూడా 'గొర్రెలలా కాదు సింహంలా ధైరంగా బ్రతకమని' దేనికి భయపడవద్దని అంటారు. 'ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన కొంతమంది యువకులను నాకు అప్పగిస్తే ఈ దేశం స్వరూపాన్నే మార్చేస్తాను' అని స్వామీజీ తరచూ అనేవారు. మన దేశంలో యువత మనసులో స్ఫూర్తి నింపినవారిలో వివేకానంద అంతటి వారు మరొకరు లేరు. అందుకే మన దేశంలో ఆయన పుట్టినరోజు జనవరి 12 ను 'నేషనల్ యూత్ డే' గా జరుపుకుంటారు. ఆయన తన ప్రసంగాలతో, సూక్తులతో పుస్తకాలతో, యువతరాన్ని ఉత్తేజపరిచి, దిశానిర్దేశం చేశారు. జీవితం నిరాశ నిస్పృహలతో నిండిపోయినప్పుడు, భయ భ్రాంతులకు గురైనపుడు, మనసు చెడు మార్గాలవైపు మళ్ళి ఏమిచెయ్యాలో దిక్కు తోచని పరిస్థితులలో ఉన్నపుడు ఒక్కసారి స్వామి వివేకానందకి సంబందించిన పుస్తకాలు, సూక్తులను చదవండి. వివేకానందుడి సందేశాలు సూటిగా మన హృదయాన్ని తాకుతాయి. మనసులో ఒక తెలియని ధైర్యం, ఆలోచనలో మార్పు కలుగు తుంది. జీవితానికి అసలైన అర్థం తెలుస్తుంది. నిద్రాణమై ఉన్న భారత జాతిని మేల్కొలిపిన ఆ మహనీయుడు, యుగ పురుషుడు ఎప్పటికి మన గుండెల్లో నిలిచే ఉంటారు. అమెరికాకు వెళ్ళి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేయడం ద్వారా భారత కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వామి వివేకానంద. యువత తమ తెలివితేటలతో ఆధునిక భారత నిర్మాణానికి పూనుకోవడం ద్వారానే ఆయనకు నివాళి అర్పించగలదు.. భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద. అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. ఎంతో మంది అతనికి శిష్యులయ్యారు. పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఆయనే. తూర్పు దేశాల తత్త్వమును షికాగోలో జరిగిన ప్రపంచ సర్వమత సమ్మేళనంలో 1893 లో ప్రవేశపెట్టాడు. అక్కడే షికాగోలోను, అమెరికాలోని ఇతర ప్రాంతాలలోను ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు. తిరిగి భారత దేశం వచ్చిన వివేకానంద రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడు. ఇంతటి ఘనత సాధించిన స్వామి వివేకానంద కేవలం ముప్పై తొమ్మిది ఏళ్ళ వయసు లోనే మరణించాడు. అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1984లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని 'జాతీయ యువజన దినోత్సవం'గా ప్రకటించింది. వివేకానందుడు తన సందేశంలో భారతదేశ మత సామరస్యాన్ని గురించి, వైవిధ్యాన్ని గురించి వివరించాడు. ప్రాచీన కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో దాడులు ఎదుర్కొన్న నుంచి ఇజ్రాయెలీలు, పార్సీలు వంటివారిని స్వీకరించి హృదయాలకు హత్తుకున్న భారతదేశానికి చెందినవాడినని గర్విస్తున్నానన్నాడు. వివిధ మార్గాల ద్వారా సాగిన మానవులంతా భగవంతుణ్ణి చేరుకుంటారని చెప్పే హిందూ సూక్తులను, భగవద్గీత శ్లోకాన్ని ప్రస్తావించాడు. చారిత్రకంగా ఎన్నో నాగరికతలు, దేశాలను నాశనం చేసిన మూఢభక్తి, మతతత్వాలను సర్వమత సమ్మేళనం దూరం చేస్తుందని విశ్వసిస్తున్నట్టు చెప్పాడు. తరవాత రామకృష్ణ పరమహంస సాహచర్యలో జీవితం గడిపాడు. రామకృష్ణ పరమహంస నుంచి నుండి ఎన్నో విషయాలు నేర్చుకున్నాడు. అలా చదువుకుంటూనే మెల్లగా సన్యాస మార్గంలోకి నడిచాడు. కుటుంబ కష్టాలను ఈదుస్తున్న సమయంలోనే 1886లో రామకృష్ణ పరమహంస మరణించారు. రామకృష్ణులవారు చనిపోయిన తరువాత ఆయన శిష్యులందరూ కలిసి ఒక మఠాన్ని ఏర్పాటు చేసుకుని అందులో ఉండేవారు. వాళ్ళకి నరేంద్రుడు నాయకుడిగా ఉండేవారు. కొంతకాలం తరువాత వివేకానంద దేశమంతటా పర్యటించాలనుకున్నారు. భారతదేశమంతటా ప్రయాణించి భారతీయుల స్థితిగతులను ప్రత్యక్షంగా చూసారు.ఆ సమయంలో పేదవాళ్ళ పరిస్థితి చూసి చలించి పోయారు. భారత దేశం బానిసత్వంలో మగ్గిపోవడానికి, మూఢనమ్మకాలే కారణమని గుర్తించారు. భారతదేశంలోని వివిధ మతాలను వాటి తత్వాలలను అర్థం చేసుకున్నారు. భారతీయ ఆద్యాత్మిక సందేశాన్ని ఇతర దేశాలకు అందించాలనుకున్నారు. అలా దేశమంతా పర్యటిస్తూ చివరికి కన్యాకుమారి చేరుకున్నారు. అక్కడ సముద్రంలో కొంత దూరంలో కనపడుతున్న ఒక చిన్న కొండ లాంటి ప్రదేశానికి ఈదుకుంటూ వెళ్లి అక్కడ మూడు రోజుల పాటు ధ్యానం చేసారు. ఆ ధ్యానంలో తాను ఇన్ని రోజుల నుండి చుసిన వాటిని స్పష్టంగా అర్థం చేసుకున్నారు. పాశాత్య దేశాలకు వెళ్లి భారతదేశపు గొప్పతన్నాని చాటాలని అలాగే తిరిగి వచ్చిన తరువాత నిరాశ నిస్పృహలతో నిండిపోయిన భారతీయులను మేల్కొలపాలని నిర్ణయించు కున్నారు. అయితే చికాగో లో జరగబోయే సర్వమత మహా సభలకు వెళ్లాలని, అక్కడ భారతదేశ గొప్పతన్నాని, ఆధ్యాత్మికను చాటి చెప్పాలనుకున్నారు. అలా షికాగో ద్వారా భారత ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటారు. 1893 సంవత్సరం సెప్టెంబర్ 11 న తేదీన ప్రారంభమయ్యాయి. ఇతర మతాలకు చెందిన గొప్ప గొప్ప వాళ్ళందరూ.. సూటు బూట్లతో రెడీ అయ్యి ఉంటారు. కానీ వివేకానంద దుస్తులు, వేషధారణ చూసి ఆయన్ని ఎవరూ కూడా గౌరవించలేదు. చులకనగా చూస్తారు. సభలో ఒక్కొక్కరుగా లేచి వాళ్ళ మతాల గొప్పతనం గురించి మాట్లాడుతుంటారు. చివరగా స్వామి వివేకానంద వంతు రానే వచ్చింది. స్వామిజి నిల్చుని గంభీరమైన గొంతుతో 'అమెరికా దేశపు సోదర సోదరీ మణులారా' అని పలకరించే సరికి ఆ ఒక్క పిలుపికి సభలో ఉన్న 4000 మందికి పైగా జనం లేచి 2 నిమిషాల పాటు ఆగకుండా చప్పట్లు కొట్టారట. అప్పటి వరకు అందరు 'లేడీస్ అండ్ జెంటిల్ మెన్' అంటూ స్పీచ్ మొదలు పెట్టారు కానీ వివేకానంద సోదర సోదరీమణులారా అని పలకరించేసరికి ఆ పిలుపులో ఆత్మీయత వాళ్ళ హృదయాలను తాకింది. ఏ స్వార్థం లేని పిలుపుకి కొంతమంది కన్నీరు కూడా కార్చారు. ఆ చప్పట్ల శబ్దం ఆగిన తరువాత ఆయన భారతదేశ గొప్పతనం గురించి మన దేశంలో ఆధ్యాత్మికత, సనాతన దర్మం, సంస్కృతి, సంప్రదాయాల గురించి ప్రసంగించారు. దానితో సభ మొత్తం చప్పట్లతో మారుమోగిపోయింది. సభలో ఉన్న మేధావులు, గొప్ప గొప్ప వాళ్లంతా తమ స్థాయిని కూడా మర్చిపోయి చిన్న పిల్లల్లా ఎగబడుతూ స్టేజి వద్దకు వచ్చి స్వామీజీకి షేక్ హ్యాండ్ ఇవ్వడానికి ముందుకు వచ్చారు. అప్పటి వరకు భారత దేశం అంటే, మూఢ నమ్మకాలతో, చెట్లకు పుట్లకు పూజలు చేసే ఒక అనాగరికమైన దేశం అనే భావన ఉన్న వాళ్లందరికీ భారత దేశం పట్ల ఉన్న అపోహలను తొలగించారు. గౌరవం కలిగేలా చేసారు. భారత దేశపు స్థాయిని పెంచారు. ఆ తరువాత కూడా చాలా కాలం పాటు దేశమంతా పర్యటిస్తూ ప్రసంగాలు చేస్తూ, రామకృష్ణ మఠాన్ని అభివృద్ధి చేస్తూ వచ్చారు. 1902 సంవత్సరం జులై 4 తేదీన రాత్రి 9 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు.

**నేడు స్వామి వివేకానంద జయంతి**

## మహాకుంభమేళా విశిష్టత వేరు


### త్రివేణి సంగమంలో స్నానాలు పరమపవిత్రం




ప్రయాగరాజ్,జనవరి11ఆంధ్ర ప్రగతి :మహాకుంభ మేళా..12 సంవత్సరాలకోసారి వచ్చే హిందువుల మహా సమ్మేళనం. ఇది ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్, హరిద్వార్, నాసిక్, ఉజ్జయినలలో మహాకుంభ మేళా నిర్వహిస్తారు.. జనవరి 13 సంక్రాంతి రోజు ప్రారంభమై ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. ఈ మహాకుంభ మేళాకు దేశ విదేశాల నుంచి 40 కోట్ల హిందువులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ హిందూ మహా సమ్మేళనానికి లక్షలాది మంది భక్తులు తరలి వస్తారు..గంగా, యమునా , సరస్వతి నదుల సంగమం అయిన త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానాలు చేస్తారు. 2025 మహాకుంభమేళా 20258 మహా కుంభమేళా అన్ని కుంభమేళాలలో అత్యంత పవిత్రమైనది. ప్రతి 144 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. ప్రత్యేకమైన ఖగోళ పరిణామాలు జరిగే గొప్ప కార్యక్రమంగా భావిస్తున్నరు. దాదాపు 400 మిలియన్ల మంది సందర్శకులు, హిందువులు వస్తారని తెలుస్తోంది. ఇది సాధారణ కుంభమేళా కంటే చాలా ఎక్కువ. 2025 మహాకుంభమేళా లాంటిది తిరిగి 2169 వరకు జరగదు. ఈకుంభ మేళాలో పాల్గొని భక్తులకు మంచి అనుభూతిని కలిగిస్తుందని మేళా నిర్వాహకులు చెబుతున్నారు.జ్యోతిష్య శాస్త్ర కారకాలు, ముఖ్యంగా గురు గ్రహం, సూర్యుని స్థానాలు ఈ పవిత్రమైన పండుగ సమయాన్ని నిర్ణయిస్తాయని చెబుతున్నారు. ఈ మహా కుంభమేళా సమయంలో స్నానం చేయడం వల్ల పాపాలు తొలగిపోయి మోక్షం లభిస్తుందని భక్తులు నమ్ముతారు. జనవరి 13 పౌష్ పూర్ణిమతో ప్రారంభమై ఫిబ్రవరి 26 మహా శివరాత్రితో ముగుస్తుంది. మహా కుంభమేళా ప్రయాగ్‌రాజ్‌లో ప్రతి 144 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించ బడుతుంది.ఇది అత్యంత పవిత్రమైనది. పూర్ణ కుంభమేళా: నాలుగు ప్రదేశాలలో ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. అర్ధ కుంభమేళా ప్రయాగ్‌రాజ్ ,హరిద్వార్‌లలో ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. మాఘ మేళా: మాఘ మాసంలో (జనవరి--ఫిబ్రవరి) ప్రయాగ్‌రాజ్‌లో సంవత్సరానికోసారి జరుగుతుంది.

## కృష్ణుడి సేవలో తరించిన గోదాదేవి

**విగ్రహరూపంలో స్వామిని పరిణయామాడిన మహాసాధ్వి - సంక్రాంతి ముందు ఏటా గోదా కళ్యాణం ప్రత్యేకం**



శ్రీరంగం,జనవరి11ఆంధ్ర ప్రగతి :
మిగిలిన దేవతా కళ్యాణోత్సవాలతో పోలిస్తే గోదా రంగనాథుల కళ్యాణం ప్రత్యేకతకు రెండు కారణాలు ఉన్నాయి. గోదాదేవి అద్భుతమైన వ్రతాన్ని ఆచరించి, ఆ ఆచరించిన దాన్ని మన దాకా ఆచరించేట్టుగా చేసింది అందుకే 'పాడియరుళవల్ల పల్-వళై యాయ్' అని అంటుంటాం కదా. తాను ఆచరించిన దాన్ని ఎంతో కాలం దాక ఆచరించగలిగేట్టుగా ప్రబంధాన్ని అందించింది. అది గోదాదేవి గొప్పతనం. ఇది వరకు ఇలాంటి వ్రతాన్ని గోపికలు చేసారు కానీ వారు తరువాతి వారికి ఏమి అందించలేదు శ్రీకృష్ణుని అనుభవాన్ని పొంది ఊరుకున్నారు. గోదాదేవి ఒక్కో పాటలో మనం ఏం తెలుసుకోవాలి, ఎలా తెలుసుకోవాలి, ఎలా ఆచరించాలో చెప్పింది. సీతమ్మ కానీ పద్మావతి అమ్మవారు కానీ భగవంతుణ్ణి తనవంటి కదిలే రూపంలోనే వివాహ మాడారు వారి అవతారాల్లో. కానీ గోదా దేవి మానవకన్యగా ఉంటూ విగ్రహ స్వరూపుడైన రంగనాథున్ని వివాహమాడింది. తన ఆచరణతో విగ్రహ స్వరూపుడైన భగవంతుణ్ణి కదిలేట్టు చేసుకుంది. ఇదే అమ్మవారి యొక్క గొప్పతనం. మన ఎదురుగుండా కనిపించే విగ్రహాన్ని, అది దైవమని విశ్వసించి, మనం చెప్పినట్లుగా మనం పిలిచినట్లుగా అది కదల గలుగుతుంది, పలకగలుగుతుంది అనే విశ్వాసాన్ని ఆండాళ్ తల్లి నిరూపించి చూపించింది. 'ఉలగనిల్ తోత్రమాయ్ నింద్ర శుదరే తుయిలెరాయ్', అంది అమ్మ అంటే లోకంలో కంటికి కనిపించేట్టుగా విగ్రహరూపంలో ఉండే భగవంతుడా! ఆ విగ్రహ రూపంలో నీ ప్రభావము అనుపమానము, అసమానము అని విశ్వసిస్తున్నాను అని చెప్పి భగవంతుణ్ణి కదిలేట్టు చేసింది. అంతే కాదు స్వామి విగ్రహరూపంలో ఉన్నా ఆయన్ని నిర్బందించి, బంధించి, ఆయన్ని పొందింది. అందుకే ఎక్కడో శ్రీవిల్లిపుత్తూరులో ఆంఢాళ్ ఉంటే, శ్రీరంగంలో ఉన్న స్వామి స్పందించి అర్చకులని, రాజుని అమ్మని తీసుకురమ్మని ప్రేరేపించి రప్పించుకున్నాడు. విగ్రహంలో ఉన్న స్వామితో వివాహమని తెలియగానే జనాలు తండోపతండాలుగా తరలి వచ్చి ఆశ్చర్యపోయినందుకే ఆ వీధికి చిత్రవీధి అనే పేరు ఏర్పడిపోయింది. తరువాత వీది ఉత్తరవీది, అక్కడ ఉన్న స్వామి అమ్మని వివాహమాడి గోదాదేవిని తనలో చేర్చుకున్నాడు. మానవకన్యగా ఉన్న ఆండాళ్ తల్లిని ఉత్సవ మూర్తిగా మలచి తానూ ఉత్సవ మూర్తిగా కలిసి ఉన్నాడు. తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరులో విష్ణుచిత్తుడనే భక్తుడు ఉండేవాడు. ఈ విల్లిపుత్తూరులోనే శ్రీకృష్ణుడు, మర్రి ఆకు మీద తేలియాడుతూ లోకాన్ని రక్షించాడని నమ్మకం. అందుకే ఇక్కడి ఆలయంలోని ప్రధాన దైవం ఆ చిన్నికృష్ణుడే. విష్ణుచిత్తుడు నిత్యం ఆ కృష్ణునికి పుష్పమాలలని అర్పిస్తూ ఉండేవాడు. ఆయనను విష్ణుభక్తులైన ఆళ్వారులలో ఒకరిగా ఎంచి, ఆయనకు పెరియాళ్వారు అంటే - పెద్ద ఆళ్వారు అన్న గౌరవాన్ని కూడా అందించారు. అలాంటి పెరియాళ్వారు ఒకసారి తులసి మొక్కల కోసం పాదులు తీస్తుండగా ఒక పాప కనిపించింది. ఆమెను సాక్షాత్తూ భగవంతుని ప్రసాదంగా భావించి ఆమెను పెంచుకోసాగాడు విష్ణుచిత్తుడు. ఆమెకు 'కోదై' అంటే - పూలమాల అన్నపేరుతో గారాబంగా పెంచసాగాడు విష్ణుచిత్తుడు. ఆ పేరే క్రమంగా గోదాగా మారింది. గోదాదేవి చిన్ననాటి నుంచి కృష్ణుడి లీలలను ఆడుతూపాడుతూ పెరిగిందే. యుక్తవయసు వచ్చేసరికి ఆ భక్తి కాస్తా ప్రేమగా మారిపోయింది. కళ్లుమూసినా, తెరిచినా ఆ నల్లనివాడే కనిపించసాగాడు. తన చుట్టూ ఉన్న స్నేహితురాళ్లంతా ఒకప్పటి గోపికలనీ, తానుండే విల్లిపుత్తూరు ఒకనాటి గోకులమని భావించసాగింది. అంతేకాదు! తన తండ్రి విష్ణుచిత్తుడు రోజూ భగవంతుని కోసం రూపొందించే మాలలను ముందు తనే ధరించి, తనలో ఆ కృష్ణుని చూసుకుని మురిసిపోయేది. ఈ దృశ్యం ఒకరోజు విష్ణుచిత్తుని కంట పడనే పడింది. తన కూతురు చేసిన పని వల్ల ఇన్నాళ్లూ ఆ దేవదేవుని పట్ల అపచారం జరిగిందని బాధపడ్డాడు. కానీ ఆ రోజు కృష్ణుడు అతనికి కలలో కనిపించి, గోదాదేవి సాక్షాత్తూ భూదేవి అవతారమేననీ, ఆమె వేసుకున్న మాలలను ధరించిడం వల్ల తనకు అపచారం కాదు కదా, ఆనందం కలుగుతుందనీ తెలియచేశాడు.ఇలాంటి సంఘటనలన్నీ గోదా మనసులో కృష్ణప్రేమని మరింతగా పెంచాయి. ఇలా సాగుతున్న గోదాదేవి ప్రేమకు, ఆ కృష్ణుడు లొంగక తప్పలేదు. దాంతో ఆయన విష్ణుచిత్తునికి కనిపించి, గోదాదేవిని శ్రీరంగానికి తీసుకురమ్మనీ? అక్కడ రంగనాథునిగా వెలసిన తాను గోదాదేవిని వివాహం చేసుకుంటాననీ చెప్పాడు. శ్రీరంగంలోని ఆలయ అర్చకులకు కూడా ఈ విషయాన్ని తెలియచేశాడు. కృష్ణుని ఆదేశాలను విన్న విష్ణుచిత్తుని సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. వెంటనే గోదాదేవినీ, విల్లిపుత్తూరులోని ప్రజలనూ తీసుకుని శ్రీరంగానికి బయల్దేరాడు. అక్కడ వారి రాక గురించి ముందే తెలిసిన అర్చకులు వారిని ఆలయంలోకి తీసుకువెళ్లారు. పెళ్లికూతురిగా గర్భగుడిలోకి ప్రవేశించిన గోదాదేవి,
అందరూ చూస్తుండగా ఆ రంగనాథునిలో ఐక్యమైపోయింది. ఇదంతా మకర సంక్రాంతికి ముందు భోగిరోజు జరిగింది. అందుకే ప్రతి వైష్ణవాలయంలో భోగినాడు గోదాదేవికి, విష్ణుమూర్తితో కళ్యాణం జరుపుతారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రీన్ కో ప్రాజెక్టును సందర్శిస్తున్న సందర్భంగా

# పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జనవరి 11:
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ నంద్యాల జిల్లా పాణ్యం మండలం కందికాయపల్లే గ్రామంలో గల గ్రీన్ కో ప్రాజెక్టును సందర్శిస్తున్న సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హెలిప్యాడ్ , వ్యూ పాయింట్ పవర్ హౌస్ మరియు గ్రీన్ కో ప్రాజెక్ట్ లో ఉపముఖ్యమంత్రి గారు పర్యటించే ప్రదేశాలను సందర్శించి భద్రత ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి స్వాగతం పలికిన నంద్యాల జిల్లా ఎస్పీ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జనవరి 11:
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ నంద్యాల జిల్లా పాణ్యం మండలం కందికాయపల్లే గ్రామంలో ప్రపంచంలోనే మొదటిది,పెద్దది అయిన గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ సందర్శనకు విచ్చేసిన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికిన నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా .

# నియామక పత్రాన్ని అందుకున్న ముద్దం నాగ నవీన్



ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ జనవరి 11:
నంద్యాల జిల్లా విజిలెన్స్ అండ్ మానిటింగ్ కమిటీ సభ్యునిగా ముద్దం నాగ నవీన్ నంద్యాల నియోజకవర్గం నుంచి ఎన్నుకున్నట్లు నంద్యాల జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ సూపరెంట్ శ్రీమతి జమునకుమారి మరియు మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ముద్దం నాగ నవీన్ కు కలెక్టర్ ఉత్తర్వులను చేతికి అందజేశారు.
ఈ సందర్భంగా ముద్దం నాగ నవీన్ మాట్లాడుతూ నంద్యాల 19 వార్డు నుంచి నన్ను నా సేవలను గుర్తించి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ఎంపిక చేసిన జిల్లా అధికారులకు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కు , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ కి , అలాగే నా వెంట ఉండి నువ్వు ఏదైనా సాధించగలవు అని ధైర్యం ఇచ్చిన మిత్రులు, శ్రేయోభిలాషులు రాజేష్ (బుజ్జి) , షబ్బీర్ , షాకీర్, అక్బర్ , అలీ గార్లకి అదేవిధంగా నా ప్రతి పనిలోనూ వారి సహాయ సహకారాలు అందిస్తున్న టిడిపి కౌన్సిలర్లకి , మాజీ కౌన్సిలర్లకి , వార్డ్ ఇంచార్జ్ లకి , వార్డు అధ్యక్షులకి , టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు , మిత్రులకు, శ్రేయోభిలాషులకు, మీడియా ప్రతినిధులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆన్లైన్ యాప్ లను రద్దు చేయాలి.

### -సేవ్ యూత్ బ్యాండ్ ఆన్లైన్ యాప్.
### -ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాముడు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జనవరి 11:
ఆన్లైన్ యాప్ ల పై యువతకు ప్రజలకు అవగాహన కల్పించాలి- ఆన్లైన్ మోసాలు చేస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి.విజయవాడ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఆన్లైన్లో యాప్ల ద్వారా జరుగుతున్న మోసాల గురించి వివరించిన,ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాముడు మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు ఆన్లైన్లో యాప్ల ద్వారా జరిగే మోసాలు పెరిగిపోతున్నాయని ఆన్లైన్ యాప్ ల ద్వారా యువత ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు. మొబైల్స్ వాడడం ద్వారా ఆన్లైన్ యాప్ ల యొక్క యాడ్స్ రావడం వల్ల ఇన్స్టాల్ అయ్యి వాటంత ఓటిపిలు తీసుకొని వాటి డీటెయిల్స్ ను నమోదు చేసుకొని ప్రజలను యువతను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని. ఈ విధంగా రాష్ట్రంలో సైబర్ నేరాలు రోజురోజుకు పెట్రేగిపోతున్నాయని వారు తెలిపారు. ఆన్లైన్ యాప్ ల ద్వారా యువత చెడు దారిలో నడుస్తున్నారని, చాలా రకాలుగా మోసపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వము ఆన్లైన్ యాప్ ల ద్వారా జరిగేటటువంటి మోసాల పైన ప్రజలకు యువతకు విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, ఆన్లైన్ యాప్ లలో మోసాలు చేసే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని ప్రచారాలు నిర్వహించాలని విజయవాడలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు విజ్ఞప్తి చేయడం జరిగిందని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాముడు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

# గిరిజనులంతా సంఘటితం కావాలి.

### -ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్
### -ముఖ్యఅతిథిగా హాజరుకానున్న భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 11:
నందమూరి నగర్ లో గోడపత్రికలు ఆవిష్కరించిన ఏపీ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, బాల నాయక్ గిరిజన సంఘ నాయకులు ఈనెల 19వ తేదీన గిరిజన ఆదివాసి సమ్మేళన సభ విజయవాడ వేదికగా నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ తెలిపారు.శనివారం నంద్యాల పట్టణంలోని స్థానిక నందమూరి నగర్ కాలనీలో రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్ సమావేశం నిర్వహించారు. అనంతరం గిరిజనులతో కలిసి సభ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మాట్లాడుతూ అట్టడుగున నివసిస్తున్న గిరిజనులంతా ఏకమై ఐక్యమత్యంతో ఉండి సంకటితం కావాలన్నారు. మన హక్కులను కాపాడుకునేందుకు మనమే ఉద్యమించాలన్నారు. గిరిజన ప్రజా సమాఖ్య, గిరిజన విద్యార్థి సమాఖ్య జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే గిరిజన ఆదివాసి సమ్మేళన సభ జయప్రదం చేయాలని ఆయన గిరిజనులకు పిలుపునిచ్చారు. ఈ



సభకు ముఖ్యఅతిథిగా భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్, ఏపీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకర్రావు, సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ కేరళ ఐజి లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్ మరియు ప్రముఖ నేతలు హాజరవుతున్నారన్నారు. అదేవిధంగా గిరిజన సంస్కృతి సంప్రదాయాలతో గిరిజన కళాబృందం చే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. గిరిజన ప్రజల జీవన ప్రమాణం స్థాయిని పెంచే లక్ష్యంతో గిరిజనుల ఆత్మగౌరావానికై జరిగే గిరిజన ఆదివాసి సమ్మేళన సభకు వేలాదిగా గిరిజన ఆదివాసిలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బాల నాయక్, జనార్ధన్ నాయక్,దెను నాయక్,రవి నాయక్,పులన్న నాయక్, నాను నాయక్, లక్ష్మ నాయక్, మరియు తదితల గిరిజన నేతలు పాల్గొన్నారు.

# వై.యస్.ఆర్ నగర్ 38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు ఆధ్వర్యంలో ఊపు అందుకున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 11:
రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ మరియు వారి తనయులు ఎన్ ఎండి ఫిరోజ్ మరియు ఎన్ఎండి ఫయాజ్ ఆశీస్సులతో నంద్యాల పట్టణంలోని 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చివరి దశలో వార్డు ఇన్చార్జి తాటికొండ బుగ్గరాముడు ఆధ్వర్యంలో రెండు రోజుల లోపు దాదాపు 500 సభ్యత్వాలు పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ. సభ్యత్వం చేసుకోవడం ద్వారా వచ్చే ప్రయోజనాలు ఆయన ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్ బాబు,వడ్డే నాగేంద్ర,హిమామ్ హుస్సేన్,జాఫర్, హుస్సేన్,రమణ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ మండలం కోట కందుకూరు గ్రామంలో

# మినీ గోకులం షెడ్ ప్రారంభోత్సవం

### పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జనవరి 11:
ఆళ్లగడ్డ తాలూకాలో మొత్తం 120 గోకులం షెడ్లు రావడం జరిగింది ఇప్పటికి 30 గోకులం షెడ్లు కంప్లీట్ అవ్వడం జరిగింది దాదాపుగా 2 కోట్ల 76 లక్షల రూపాయలు ఆళ్లగడ్డ తాలూకా శాంక్షన్ కావడం జరిగింది గత ప్రభుత్వం లో గోకులం షెడ్లను ఎత్తేసి కట్టుకున్న వారికి కూడా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం. మళ్లీ టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత గతంలో ఎవరైతే గోకులం షెడ్లు కట్టించుకున్నారో వారికి అమౌంట్ ఇవ్వడమే కాకుండా కొత్త గోకులాలను కూడా తెచ్చి రైతులను ఎంతో ఆదుకున్న ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం.తిరుమలలో వైకుంఠ ఏకాదశి జరిగిన ఘటన చాలా బాధాకరం కొంతమంది చనిపోవడం జరిగింది మరి కొంతమంది హాస్పిటల్ లో ఉండడం జరిగింది. ఇదే వైసిపి ప్రభుత్వం లో జరిగి ఉంటే జగన్మోహన్ రెడ్డి దిగివచ్చేవాడా ఈరోజు సీఎం నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ హాస్పిటల్ కి వెళ్లి వాళ్లను పరామర్శించి ఆదుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. వైసిపి నాయకులు దీనిని రాజకీయం చేస్తు చంద్రబాబు నాయుడు చేపించిన హత్య అంటున్నారు. రోజా ఏం మాట్లాడుతుందో ఆమెకే అర్థం కావడం లేదు.వైసీపీ నాయకులను మేము అడుగుతున్నాం గతంలో కూడా వైజాగ్ లో ఎల్జి ఫార్మర్స్ దగ్గర గ్యాస్ పేలి చాలామంది చనిపోవడం జరిగింది దీనిని మేము రాజకీయం చేయలేదు ఎందుకంటే ఇవన్నీ మన చేతుల్లో లేనివి వైసీపీ నాయకులందరికీ మేమొకటే చెబుతున్నాం చంద్రబాబు నాయుడు గారు మంచితనంతో ఏమీ చేయలేని అనుకుంటున్నారేమో లోకేష్ అన్నగారు మేము అందరం ఉన్నాం నీచ రాజకీయాలు చేస్తే సహించేది లేదు.ఆళ్లగడ్డలో వైసీపీ నాయకులు ఏమైపోయారు గుర్రాల రేసులు డబ్బులు సంపాదించుకుంటూ హైదరాబాద్ కి వెళ్లిపోయారు నేను ఒకటే చెబుతున్న ఆళ్లగడ్డలో ఉంటూ ప్రజలకు ఏం జరుగుతున్నాయో చూసుకొని ప్రెస్ మీట్ లు పెట్టండి నేను సమాధానం చెప్తాను కదా మీకు ప్రజలు అవసరం లేదు డబ్బుంటే చాలు, వైసిపి నాయకులు గెలిచింది 11 సీట్లు వాళ్ళు అసెంబ్లీకి రావడం మానేశారు. అసెంబ్లీకి వస్తేనే కదా సమస్య లేదు తెలిసేది అని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారు.





# విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రవికాంత్ బాబు కి సన్మానం.



ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 11:
నంద్యాల జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నంద్యాలకు చెందిన దనాల రవికాంత్ బాబు నియామకం అయ్యారు. శనివారం మహానంది మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెసిడెంట్ పిఎన్ఎస్. రాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి, పూలమాలవేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భాను స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ధనాల రవికాంత్ బాబు, గత నాలుగు సంవత్సరాలుగా ఆయన చేసిన సేవలు అమోఘం అని, ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించాలని అన్నారు.ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా రావడం చాలా సంతోషకరమన్నారు.

# గ్రామ, వార్డు సచివాలయాల్లో రేషనలైజేషన్..!

**-మూడు కేటగిరీలుగా సచివాలయాల విభజన.**

**-కనీసం 2500 మందికి ఒక గ్రామ, వార్డు సచివాలయం.**

**-మల్టీపర్పస్ ఫంక్షనరీస్, టెక్నికల్ ఫంక్షనరీలుగా ఉద్యోగులు.**

**-గ్రామాల్లో టెక్నాలజీ ప్రమోషన్‌కు ఆస్పిరేషనల్ సెక్రటరీలు.**

**-కొత్త ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష.**

**-తన ఫోటో లేకుండా సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆదేశం.**

ఆంధ్ర ప్రగతి అమరావతి, జనవరి 11:
గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల రేషనలైజేషన్ ద్వారా వారి నుంచి మంచి సేవలు పొందేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. కొన్ని చోట్ల ఎక్కువగా, కొన్ని చోట్ల తక్కువగా గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఉన్నారు. రేషనలైజేషన్ ద్వారా వీటిని సరిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. రాష్ట్రంలో ప్రస్తుతం 11,162 గ్రామ సచివాలయాలు, 3,842 వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటిలో 1,27,175 మంది పనిచేస్తున్నారు. ప్రతి సచివాలయంలో 10 మంది ఉద్యోగులు ఉండేలా ఈ విభాగాన్ని డిజైన్ చేయగా... చాలా ప్రాంతాల్లో తక్కువ మంది సిబ్బందితో కార్యకలాపాలు నడిపిస్తున్నారు. కొన్నిచోట్ల 4 నుంచి ఆరుగురితో సచివాలయాలు పనిచేస్తున్నాయి. రేషనలైజేషన్‌లో భాగంగా మల్టీపర్పస్ ఫంక్షనరీస్, టెక్నికల్ ఫంక్షనరీస్‌గా వీరిని విభజించాలనేది ప్రతిపాదన. మల్టీపర్పస్ ఫంక్షనరీస్ విభాగంలోకి విలేజ్ సెక్రటేరియట్ పరిధిలోని పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, గ్రామ మహిళా పోలీస్ వస్తారు. అలాగే వార్డు సెక్రటేరియట్‌లో వార్డు అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, వార్డు ఎడ్యుకేషన్ అండ్ డాటా ప్రాసెసింగ్ సెక్రటరీ, వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీ, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి వస్తారు.

టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగంలోకి గ్రామ సచివాలయం పరిధిలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, ఎఎన్ఎం, సర్వే అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్ సెక్రటరీ, వెటర్నరీ సెక్రటరీ, ఎనర్జీ అసిస్టెంట్ ఉంటారు. టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగంలో వార్డు సచివాలయంలో వార్డు రెవెన్యూ సెక్రటరీ, వార్డు హెల్త్ సెక్రటరీ, వార్డు ప్లానింగ్ సెక్రటరీ, వార్డు ఎమినిటీస్ సెక్రటరీ, వార్డ్ శానిటేషన్ సెక్రటరీ, వార్డు ఎనర్జీ సెక్రటరీ వస్తారు. 2500 మంది లోపు జనాభాకు ఇద్దరు మల్టీపర్పస్



ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఆరుగురు ఉంటారు. 2500 నుంచి 3500 మంది జనాభాకు ముగ్గురు మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఏడుగురు ఉంటారు. 3501 నుంచి ఆపై జనాభాకు నలుగురు మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఎనిమిది మంది ఉంటారు. ఈ విధంగా రేషనలైజేషన్ చేస్తే 2500లోపు జనాభా కలిగిన ప్రాంతంలో ఆరుగురు సిబ్బందితో 3,562 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. 2500 నుంచి 3500 మంది జనాభా కలిగిన ప్రాంతంలో ఏడుగురు సిబ్బందితో 5,388 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. 3500 పైగా జనాభా కలిగిన ప్రాంతంలో 8 మంది సిబ్బందితో 6054 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. మొత్తం 15,004 గ్రామ వార్డు సచివాలయాలు ఉంటాయి. ఈ అంశాలను సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.అనంతరం సీఎం మాట్లాడుతూ ఒకరిని ఆస్పిరేషనల్ సెక్రటరీగా నియమించాలని సూచించారు. వీరి ద్వారా ఎఐ, డ్రోన్ వంటి కొత్త టెక్నాలజీని గ్రామాల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సెక్రటరీ ద్వారా గ్రామాల్లో, వార్డుల్లో టెక్నాలజీ పరంగా సేవలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రతి ఇంటినీ జియో ట్యాగింగ్ చెయ్యాలని సూచించారు. కనీసం 2500 జనాభాకు లేదా 5 కి.మీ పరిధిలో ఒక సెక్రటేరియట్ ఉండాలని సిఎం సూచించారు. ఏజెన్సీలలో అవసరం అయితే అదనంగా సచివాలయాలు పెంచాలని సూచించారు. గతంలో ప్రతిపాదించిన విధానం ప్రకారం మొత్తం 1,61,000 సచివాలయ ఉద్యోగులు ఉండాలి. కానీ ప్రస్తుతం 1,27,000 మంది మాత్రమే పనిచేస్తున్నారు. అయితే ప్రస్తుతం కొత్తవిధానం వల్ల తక్కువ సంఖ్యతో ఎక్కువ సేవలు పొందే అవకాశం ఉంది. ఉన్నవారిని సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా మెరుగైన సేవలు అందించనున్నారు. కొత్త విధానం అమలు పరిస్తే 15 వేల మంది సెక్రటేరియట్ స్టాఫ్ అదనంగా ఉంటారు. వీళ్లలో సాంకేతికంగా అవగాహన ఉన్న వారిని శిక్షణ ఇచ్చి యాస్పిరేషనల్ సెక్రటరీగా నియమించాలని సీఎం సూచించారు. అదే విధంగా ప్రజల సమాచారం పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సమాచారం లేని ప్రజలకు సంబంధించి పూర్తి వివరాలు తీసుకునే పక్రియను ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాలు రియల్‌టైమ్ గవర్నెన్స్ కార్యాలయాలుగా పనిచేయాలని సిఎం సూచించారు. సచివాలయాల పనితీరు అంచనా వేసి వారికి తగిన విధంగా బహుమతి ఇవ్వాలన్నారు. పంచాయతీ కార్యదర్శి/వార్డు పరిపాలనా కార్యదర్శి సచివాలయ విభాగానికి అధిపతిగా ఉంటారు.

## కొత్తపల్లి గ్రామంలో గోకులం షెడ్లను ప్రారంభించిన తాతిరెడ్డి తులసి రెడ్డి




**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జనవరి 11:**
టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, తాతిరెడ్డి తులసి రెడ్డి సీనియర్ న్యాయవాది నంద్యాల స్థానిక కొత్తపల్లి గ్రామంలో రెండు లక్షల 4 వేలు లతో రూపు దిద్దిన రెండు గోకులం షెడ్లను ఏర్పాటు చేయడం జరిగింది తులసి రెడ్డి రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, పదవికి ప్రమాణస్వీకారం చేసిన రోజు నుంచి ప్రతినిత్యం రైతులకు సహాయ సహకారాలు అందిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నారు అయితే గోకులం షెడ్లను తులసి రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మా గ్రామంలో పశువులకు షెడ్యూల్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని రైతు బాంధవుడు తులసి రెడ్డి సహకారంతో ఈరోజు రెండు చెట్లను ప్రారంభించడం జరిగిందని రైతులు ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామంలో ఒక్కొక్క షెడ్డు 2 లక్షల 40 వేలతో ఏర్పరచడం జరిగిందని ఈరోజు రెండు గోకుల షెడ్లను ప్రారంభించడం ఈ కార్యక్రమంలోసుగుణ కుమారి ఎంపీడీవో గీతా వాణి పంచాయతీ సెక్రెటరీ పాల్గొనడం జరిగింది టిడిపి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మరిన్ని సేవా కార్యక్రమంలోను చేయడం జరుగుతుందని తెలిపారు ఈ సందర్భంగా రైతులు ఘనంగా సత్కరించారు.

## ఈ నెల15న గోపూజ కార్యక్రమాలు.

### -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.

ఆంధ్ర ప్రగతి కర్నూలు జనవరి 11:
ఈనెల 15న కనుమ పండుగను పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్నూలు నగరశివారులోని గోదాగోకులంలో వెలసిన శ్రీ గోదా రంగనాథ స్వామి దేవస్థానం నందు, నంద్యాల జిల్లా, మండలకేంద్రమైన మిడుతూరులోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు ఉదయం 10 గంటలకు గోపూజ, గో విశిష్టతపై ధార్మిక ప్రవచనాన్ని ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట



రెడ్డి, గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, ట్రస్టీ పల్లెర్ల నాగరాజు తెలిపారు. ఇందుకు సంబంధించిన బ్యానరును స్థానిక గోదాగోకులం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రమేశ్ బట్టర్ ఆచార్యులు, యం.రాంభూపాల్ రెడ్డి, మాకం శ్రీనివాసులు, పి. వి. సుబ్రమణ్యం, పాలాది సుబ్రహ్మణ్యం, వేముల జనార్ధన్, పెరుమాళ్ళ బాల సుధాకర్, రాధాకృష్ణ, బచ్చు నాగ సురేశ్, వేముల ఎల్లయ్య, తరిగొండ వెంగమాంబ సేవాసమితి వ్యవస్థాపకులు పసుపులేటి నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం.

**-రైతులకు లాభాలు వస్తే అందరికీ వచ్చినట్లే.**

**-గుడికల్లు గ్రామంలో శ్రీరామ నగర్ లో మినీ గోకులం షెడ్డు ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి ఎమ్మిగనూరు జనవరి 11:
రైతులు వేసే పంటలకు లాభాలు వస్తే గ్రామానికి, నియోజకవర్గాలని, రాష్ట్రానికి లాభం వచ్చినట్లేనని, కూటమి ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. ఎమ్మిగనూరు మండలం గుడికల్లు గ్రామంలో శ్రీరామ నగర్ లో మినీ గోకులం షెడ్డు నిర్మాణం పూర్తి చేసిన వాటిని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ 90 శాతం సబ్సిడీతో పశువుల షెడ్ నిర్మాణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలా సహకారంతో ఇటువంటివి షెడ్డు లను నిర్మాణం చేపట్టడం, రైతులకు ఎంతో మేలు



జరుగుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు ఇంటి ముందు రోడ్డు వేయలేని పరిస్థితికి తీసుకోచ్చారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో పశువులకు భీమా సౌకర్యం కల్పిస్తూ, పశువుల



ఆరోగ్యం కోసం కూటమి ప్రభుత్వం ఎంతో శ్రద్దా పెట్టిందన్నారు. ఈకార్యక్రమంలో మండల, గ్రామీణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 11:
నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి మరియు నంద్యాల వైద్య కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వి, బాల వెంకట్ ఏపీ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకులు ప్రసాద్ లు డిమాండ్ చేశారు. శనివారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి మరియు నంద్యాల వైద్య కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్నటువంటి ఇన్చార్జి సూపర్డెంట్ కు శానిటేషన్ కార్మికులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ కార్మికులకు నెలనెలా వేతనాలు ఇవ్వకుండా చాలా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు.మూడు నెలల నుండి జీతాలు ఇవ్వకుంటే ఏ రకంగా ఇల్లు గడవాలో అధికారులే చెప్పాలని,ఏరకంగా డ్యూటీలు చేయాలో అధికారులు చెప్పాలని వారు అన్నారు.గత మూడు నెలలుగా వేతనాలు లేకపోవడం వల్ల శానిటేషన్ కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇంటి అద్దెలు




కట్టలేక పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక పూట గడవక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కనీసం డ్యూటీలకు రావాలంటే ఆటో చార్జీలు కూడా లేనటువంటి పరిస్థితి కార్మికులు ఎదుర్కొంటున్నారని అన్నారు.అధికారులకు కాంట్రాక్టర్లకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ప్రతిసారి ఐదు నెలలు నుండి మూడు నెలల వరకు వేతనాలు పెండింగ్లో ఉంటున్నాయని, ఇది పునరావతం కాకుండా చూడాలని అన్నారు. అలాగే ఇప్పటినుండి అయినా ఏ నెలకి ఆ నెల వేతనాలు పడేలాగా చూడాలని అలాగే వారికి ఈఎస్ఐ పిఎఫ్ ఏ నెలకానెల స్లిప్పులు ఇచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇన్చార్జి సూపర్డెంట్ డాక్టర్ ఆనందరావు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఆనందరావు మాట్లాడుతూ మీ వేతనాలు వెంటనే విడుదల చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గురు స్వామి, చెన్నయ్య, మద్దిలేటి, శివకుమార్, లక్ష్మీదేవి, నాగలక్ష్మి, కుమారి, రాజు లతోపాటు శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### -సిపిఐ ఎంఎల్ మాస్ లైన్

**కర్నూలు జనవరి 11 ఆంధ్ర ప్రగతి:**
ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేకమైనటువంటి హామీల ఇచ్చి ఇప్పుడు ఏవో సాకులు చూపించి అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని తక్షణమే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆంధ్ర ప్రదేశ్ ఇన్చార్జ్ సూర్యం డిమాండ్ చేశారు . అనంతరం ఉమ్మడి కర్నూలు పార్టీ సభ్యుల సమావేశం జరిగింది.



ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల ముందు అనేకమైన ఉచిత హామీలు ఇచ్చి ఇప్పుడు ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేదని ప్రజలను మోసం చేస్తున్నాడు నిరుద్యోగ భృతి, అమ్మఒడి,రైతులకు పెట్టుబటి సహాయం,మహిళలకు నెలకు 1500 రూపాయలు,ఉచిత బస్ ప్రయాణం ఏటా డీఎస్సీ తదితరులు హామీలు వాటిని ప్రభుత్వం విస్మరించిందని హామీలు అమలు అయ్యేవరకు ఉద్యమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల సభ్యులు తిరుపాల్, ఆర్లప్ప, ఆశీర్వాదం ,రాజేష్ తదితరులు పాల్గొన్నారుద

# సిపిఐ శత జయంతి ఉత్సవాలు.





ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 11:
సిపిఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా మహానంది మండలం అబ్బిపురం గ్రామ గిరిజన కాలనీ శాఖలోపార్టీ పతాకావిష్కరణ సిపిఐ మండల కార్యదర్శి ఆర్.సామేలు ఆవిష్కరణ చేయగా సిపిఐ శాఖ కార్యదర్శి లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వెంకటేష్ లను సిపిఐ మండల సహాయ కార్యదర్శి. తుపాకుల వెంకటేశ్వర్లు మహేశ్వరమ్మ శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. అనంతరం గ్రామంలోని గిరిజన కాలనీలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న అబ్బిపురం గ్రామ సర్పంచ్. శ్రీలక్ష్మి. టిడిపి మహానంది మండల అధ్యక్షుడు ఉల్లి మధు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి. సిపిఐ జిల్లా సమితి సభ్యులు హరినాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగాపై నాయకులు మాట్లాడుతూ..

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పేదల సమస్యలపై అలుగుపెరుగని పోరాటం నిర్వహించి ప్రజలకు లక్షలాది ఎకరాలు భూ పోరాటాల ద్వారా భూములను ఇప్పించిన ఘనత దక్కుతుందనిఅన్నారు.

మహానంది మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో శ్రీనగరం అల్లినగరం,

పుట్టుపల్లె, అయ్యన్నఅరుగు,బుక్కాపురం, అబ్బిపురం గ్రామాలలో ప్రభుత్వ భూములను ఇళ్ల స్థలాలకు ఇప్పించి గ్రామాలను ఏర్పాటుచేసిన ఘనత సిపిఐ పార్టీకి దక్కుతుందని. అబ్బిపురం గ్రామ గిరిజన కాలనీ ఏర్పడి దశాబ్దాలు కావస్తున్న ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని ఇప్పటికైనా ఆత్మకూరు శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు.గ్రామ సర్పంచ్ మండల తెలుగుదేశం నాయకులు గ్రామములో పర్యటించి గిరిజన స్థితిగతులను. ఇబ్బందులను గుర్తించి గమనించాలని వారికి కనీసం మౌలిక వసతులు కల్పించేందుకు నిధులు కేటాయించేందుకు కృషి చేయాలని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలో గెలిచిన విజేతలకుబహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు లక్ష్మీదేవి. గ్రామానికి చెందిన గిరిజన కుటుంబాలు నాయకులు పాల్గొన్నారు.

# హైవే పై ప్రయాణికులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తి అరెస్టు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జనవరి 11:
దువ్వూరు పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 07/2025.యు/ఎస్ 308 (5). 319 (2) బి ఎన్ ఎస్ యాక్ట్,ఇండ్ల కుమార్ రాజా, తండ్రి పేరు: దేవదాసు, వయస్సు: 40 సంవత్సరాలు,గ్రామం: గొడిగనూరు గ్రామం, దాగలమర్రి మండలం, నంద్యాల జిల్లాసంఘటన వివరాలు:-
ఇండ్ల కుమార్ రాజా అనే వ్యక్తి విలేకరిని అని చెప్పుకొని 06.01.2025 రాత్రి 7:30 గంటల సమయంలో ఇడమడక గ్రామం సమీపంలో హైవే రోడ్డుపై ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లను బెదిరించి, ప్రతి ట్రాక్టరుకు రూ.5000 డిమాండ్ చేస్తూ, చెల్లించకపోతే ట్రాక్టర్ మీద కేసు పెట్టిస్తాను అని బెదిరించాడు. నిందితుడు పిడిబాకు తో బెదిరింపులకు దిగగా, బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. భాదితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఈ దినం అనగా 11.01.2025 వ తేది మద్యాహ్నం 02.00 పీఎం గంటలకు దువ్వూరు టౌన్ లోని వై జంక్షన్ దగ్గర పై ముద్దాయిని అరెస్ట్ చేసి, బందువులకు సమాచారం తెలిపి కోర్ట్ కు హాజరు పరచడం అయినది.


# తిరుమల అటవీ ప్రాంతంలో చిరుత సంచారం

## చిరుతను చూసి భయంతో కిందపడ్డ ఉద్యోగి

తిరుమల,జనవరి11ఆంధ్ర ప్రగతి :తిరుమలలో చిరుత సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. అలిపిరి వద్ద ద్విచక్రవాహనంపై వెళ్తున్న టీటీడీ ఉద్యోగికి చిరుత కనిపించింది. చిరుతను చూడగానే అతను తీవ్ర భయాందోళనకు గురయ్యాడు. దీంతో ద్విచక్రవాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టాడు. ప్రమాదంలో బాధితుడికి తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో అతడిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న టీటీడీ అధికారులు అప్రమత్తమయ్యారు. చిరుత సంచారంపై భక్తులను అప్రమత్తం చేశారు. అలిపిరి సమీపంలో చిరుత సంచరిస్తున్నట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. భక్తులందరూ అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు పాటించాలని హెచ్చరిస్తున్నారు. మరోవైపు చిరుత సంచారంపై అటవీశాఖ అధికారులకు టీటీడీ సిబ్బంది సమాచారం అందించారు. రంగంలోకి దిగిన ఫారెస్ట్ అధికారులు.. చిరుత కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దాన్ని పట్టుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ట్రాప్ కెమెరాలు అమర్చడం సహా బోన్ ఏర్పాటు చేయడం వంటి అంశాలపై చర్చిస్తున్నారు.

# సంక్రాంతి ప్రయాణికుల చేరవేతపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

**తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి**
**సొంతూళ్లకు పయనమవుతున్న ప్రజలు**
**అవసరమైతే ప్రైవేటు విద్యాసంస్థల బస్సులను ఉపయోగించుకోవాలన్న సీఎం**
**ప్రయాణికుల రద్దీ ఉండే రూట్లలో ప్రైవేటు స్కూళ్లు, కాలేజీ బస్సులు తిప్పాలని సూచన**



సంక్రాంతి శోభతో తెలుగు వారి లోగిళ్లలో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. ఎక్కడెక్కడో ఉన్న తెలుగు వారు సంక్రాంతి వేడుకల కోసం స్వస్థలాలకు వస్తున్నారు. ముఖ్యంగా, పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు ఏపీకి తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు.
ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే రూట్లలో ఆర్టీసీ బస్సులు సరిపోకపోతే... ప్రైవేటు పాఠశాలలు, ప్రైవేటు కళాశాలలకు చెందిన బస్సులను కూడా ఉపయోగించుకోవాలని స్పష్టం చేశారు. ప్రయాణికులను వారి స్వస్థలాలకు చేర్చేందుకు అన్ని వనరులను ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రైవేటు విద్యా సంస్థలకు చెందిన బస్సుల సాయంతో ప్రయాణికులను ప్రధాన పట్టణాల నుంచి పల్లెలకు పంపించే ఏర్పాట్లు చేయాలని నిర్దేశించారు. అయితే, ఫిట్ నెస్ ఉన్న బస్సుల్లోనే ప్రయాణికులను పంపించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ బస్సులన్నీ ఆర్టీసీ ద్వారా నడిపి ప్రజలకు ప్రయాణ కష్టాలు లేకుండా చూడాలని పేర్కొన్నారు.
చంద్రబాబు ఇవాళ మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన సూచన పట్ల ఆయన వెంటనే స్పందించి పైవిధంగా ఆదేశాలు జారీ చేశారు.

**చంద్రబాబు చిట్ చాట్ లో ముఖ్యాంశాలు...**

- రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు... ఈసారి మరింత ఎక్కువ పండుగ సందడి కనిపిస్తోంది.
- పొరుగు రాష్ట్రాల నుంచి సొంత గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు రాష్ట్ర పరిధిలో అదనపు రవాణా సౌకర్యాలు తీసుకువస్తున్నాం.
- రోడ్ల మరమ్మతుల విషయంలో చాలా వరకు మార్పు తేగలిగాం.
- వచ్చే నెలాఖరు నాటికి గుంతలు లేని రహదారుల పనులు పూర్తి చేస్తాం.
- దశల వారీగా అన్ని రహదారుల పనులు పూర్తి చేస్తాం... ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పిస్తాం.
- రాష్ట్రంలో పెట్టుబడుల రాక ఉత్సాహాన్నిస్తోంది. గ్రీన్ ఎనర్జీలో రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులు గొప్ప ముందడుగు. ఒక్క క్లీన్ ఎనర్జీలోనే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయి.
- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడంపై రాష్ట్రాన్ని మార్కెట్ చేసేందుకు దావోస్ పర్యటన ఉపయోగపడుతుంది.
- ప్రపంచ స్థాయి సంస్థలతో నెట్‌వర్క్ అవడం ద్వారా మన దగ్గర ఉన్న అవకాశాలను అందరికీ తెలిసేలా చేయవచ్చు... తద్వారా పెట్టుబడులకు అవకాశం.
- గ్రీన్ ఎనర్జీ, బయో ఫ్యూయల్స్ రంగంలో ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నాం.
- రానున్న రోజుల్లో రాష్ట్రంలో 5 వేల ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తాం.
- రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేస్తున్న బయో కంప్రెస్డ్ గ్యాస్ ద్వారా రైతులకు ఎకరానికి రూ.30 వేలు కౌలు లభిస్తుంది. తరువాత ఆ వ్యర్థాలు ఎరువులగానూ ఉపయోగపడుతాయి.
- కుప్పంలో ప్రతి ఇంటికీ పీఎం సూర్యఘర్ కార్యక్రమం చేపట్టాం. రాష్ట్రమంతటా దీన్ని విస్తరిస్తాం. ఎస్సీ, ఎస్టీలకు పూర్తి సబ్సిడీతో సూర్యఘర్ కార్యక్రమం చేపడతాం.
- ఇతర వర్గాల ప్రజలకు ప్రభుత్వ పెట్టుబడితోనే పథకం అమలుకు ఆలోచన చేస్తున్నాం. పెట్టుబడి తిరిగి వచ్చే వరకు ఆ విద్యుత్‌లో కొంత భాగాన్ని ప్రభుత్వం తీసుకుంటుంది.
- ?రెండు కిలోవాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి రూ.1.15 లక్షలు ఖర్చవుతుంది. ఇందులో కేంద్ర సబ్సిడీ పోగా మిగిలింది లబ్ధిదారులు భరించాలి.
- సోలార్‌తో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను కొంత కాలం ప్రభుత్వానికి ఇవ్వడం ద్వారా 100 శాతం సబ్సిడీ వచ్చేలా ప్రణాళిక రచిస్తున్నాం.
- సోలార్ విద్యుత్‌తో ప్రతి ఒక్కరి ఇంట్లో ఆదాయం పొందే పైలట్ ప్రాజెక్టును ఇటీవల కుప్పంలో ప్రారంభించాం.
- ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీ స్వాపింగ్ విధానం ద్వారా ప్రతి ఒక్కరూ ఆదాయం పొందవచ్చు. ఇది సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ అవుతుంది. కుప్పంలో దీన్ని పైలట్‌గా చేపడుతున్నాం.
- గ్రామ, వార్డు సచివాలయాలను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటాం. మిగులు ఉద్యోగులను సంబంధిత శాఖలకు పంపుతాం
- ప్రజలకు సంబంధించిన డేటా ద్వారా వారికి నేరుగా సంక్షేమ కార్యక్రమాలు, జీవన ప్రమాణాలు పెంచే కార్యక్రమాలు చేపడతాం.
- ప్రతి ఇంటినీ జియోట్యాగ్ చేసి... ప్రతి వ్యక్తి, ప్రతి ఇల్లు యూనిట్‌గా కార్యక్రమాలు చేపడతాం.
- డ్రోన్, ఏఐ, ఐఓటి, సీసీ కెమారాలు, అధార్ వంటి వాటి ద్వారా ప్రభుత్వ సేవల్లో, ప్రజల జీవితాల్లో మార్పులు తెస్తాం.
- ప్రజల సమాచారాన్ని రియల్‌టైంలో మానిటరింగ్, అనాలసిస్ చేయడం ద్వారా పాలన మెరుగు అవుతుంది.
- వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ మా విధానం.
- గతంలో చేపట్టిన హ్యాపీ సండే వంటి కార్యక్రమాలు మళ్లీ నిర్వహిస్తాం. హ్యాపీ సండే, కమ్యూనిటీ ఫ్రెండ్ షిప్ వంటి కార్యక్రమాలతో ప్రజల మధ్య అనుబంధాలు, స్నేహాలు పెంచుతాం.
- సెల్ ఫోన్లకు ప్రజలు బానిసల్లా మారిపోతున్నారు. లైఫ్ మరీ మెకానికల్‌గా అయిపోతుంది.
- మనం ఆనందంగా ఉండడంతో పాటు పక్కవాళ్లు కూడా ఆనందంగా ఉండాలి అందులో భాగమే పీ4.
- ?పీ4 విధానంపై కాన్సెప్ట్ పేపర్‌ను విడుదల చేస్తాం. ఉన్నతస్థానాల్లో ఉన్న వాళ్లు అట్టడుగున ఉన్న వాళ్లకు చేయూతనిచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం.

# తిరుపతి తొక్కిసలాట బాధితులకు పరిహారం

## రెండు బృందాలను నియిమించిన టిటిడి



తిరుపతి, జనవరి11ఆంధ్ర ప్రగతి :తిరుపతి తొక్కిసలాట ఘటనలో బాధితులకు పరిహారం పంపిణీ కోసం తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు.. బోర్డు సభ్యులతో రెండు బృందాలను నియమించారు. మృతుల కుటుంబాలు, గాయపడిన వారికి ఆదివారం నుంచి ఈ బృందాలు పరిహారం చెక్కులు అందజేయనున్నాయి. విశాఖ, నర్సీపట్నం వెళ్లే బృందంలో బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, జంగా కృష్ణమూర్తి, పనబాక లక్ష్మి, జానకీదేవి, మహేందర్‌రెడ్డి, ఎం.ఎస్ రాజు, భానుప్రకాశ్‌రెడ్డి ఉన్నారు. తమిళనాడు, కేరళ వెళ్లే బృందంలో శ్రీరామమూర్తి, కృష్ణమూర్తి వైద్యనాథన్, నరేష్ కుమార్, శాంతారాం, సుచిత్ర ఎల్ల ఉన్నారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున, కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇవ్వనున్నారు. మృతుల కుటుంబాల్లో పిల్లలకు విద్య అందించేందుకు వివరాలు సేకరించనున్నారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరికి రూ.5 లక్షలు చొప్పున, గాయపడిన 31 మందికి రూ.2లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నారు.

# కూటమి సర్కార్ మరో కీలక నిర్ణయం .. జగనన్న కాలనీల పేరూ మార్పు

**వైఎస్ జగన్‌కు మరో షాక్**
**ఇక జగనన్న కాలనీలు పీఎంఏవై-ఎన్టీఆర్ నగర్‌లుగా మార్పు**
**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్**



జనవరి11ఆంధ్ర ప్రగతి :
జగన్‌కు షాక్ ఇచ్చేలా ఏపీలోని కూటమి సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. గత వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన మరో కార్యక్రమం పేరును ప్రభుత్వం మార్చేసింది. నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా గత ప్రభుత్వం జగనన్న కాలనీల నిర్మాణం చేపట్టిన విషయం తెలిసిందే. గ్రామాల్లో పెద్ద ఎత్తున పేదలకు సెంటు భూమి చొప్పున ఇళ్ల స్థలాలను కేటాయించి జగనన్న కాలనీలుగా నామకరణం చేసింది. అయితే ఈ జగనన్న కాలనీల పేరును తాజాగా ప్రభుత్వం మారుస్తూ నిర్ణయం తీసుకుంది. జగనన్న కాలనీల పేరును 'పీఎంఏవై-ఎన్టీఆర్ నగర్'లుగా మార్పు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇళ్ల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద అధికంగా నిధులు కేటాయిస్తున్నా నాటి వైసీపీ సర్కార్ కేంద్ర ప్రభుత్వ పథకం పేరు పెట్టకుండా జగనన్న కాలనీలంటూ నామకరణం చేసింది. ఏపీలో టీడీపీ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పథకాల పేర్లను మార్చారు. వైఎస్ జగన్, వైఎస్ఆర్ పేర్లతో ఉన్న పలు పథకాల పేర్లను మార్పు చేసిన సంగతి తెలిసిందే. పేర్లు మార్చిన ఆ పథకాలకు స్వాతంత్ర్యోద్యమ నాయకులు, సంఘ సంస్కర్తల పేర్లను పెట్టారు. ఈ క్రమంలోనే జగనన్న కాలనీల పేర్లను కూడా పీఎంఏవై- ఎన్టీఆర్ నగర్‌లుగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇంతకు ముందు అమ్మఒడి, వైఎస్ఆర్ రైతు భరోసా, జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, జగనన్న విదేశీ విద్యాదీవెన వంటి పథకాలకు పేర్లను ప్రభుత్వం మార్చేసింది.

# విద్యార్థులకు తీపి కబురు అందించిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు: మంత్రి నారా లోకేశ్

**బకాయిలు చెల్లించాలని సీఎం చంద్రబాబు నిర్ణయం**
**రూ.6,700 బకాయిలు విడుదల చేస్తున్నామని వెల్లడి**
**చంద్రబాబు నిర్ణయంపై హర్షం వ్యక్తం చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్**
**విద్యార్థులకు రూ.788 కోట్ల బకాయిలు**



జనవరి11ఆంధ్ర ప్రగతి :
ఏపీలో వివిధ వర్గాలకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు నేడు నిర్ణయం ప్రకటించిన సంగతి తెలిసిందే. మొత్తం రూ.6,700 కోట్ల బకాయిలు విడుదల చేస్తున్నట్టు చంద్రబాబు పేర్కొన్నారు. విద్యార్థుల కూడా బకాయిలు చెల్లిస్తున్నామని తెలిపారు. దీనిపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. కంస మామ మోసం చేసి పోతే మన చంద్రన్న న్యాయం చేస్తున్నారని కొనియాడారు. "జగన్ రెడ్డి గారు ఫీజు బకాయిలు పెట్టి లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడారు. తాను పెట్టిన బకాయిలు ప్రజా ప్రభుత్వం తీర్చాలని రోడ్డెక్కిన ఘనత కూడా ఆయనకే దక్కింది. గత పాలకులు చేసిన పాపాలకు విద్యార్థులు బలి కాకూడదని నేను విద్యా శాఖా మంత్రి అయిన వెంటనే కాలేజీ యాజమాన్యాలతో చర్చలు జరిపి సర్టిఫికెట్లు ఇచ్చే ఏర్పాట్లు చేశాం. దశల వారీగా ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లిస్తాం అని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఈ రోజు రూ.788 కోట్లు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నాం. పండుగ వేళ విద్యార్థులకు తీపి కబురు అందించిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి కృతజ్ఞతలు. ఏపీకి ఇది సంక్రాంతి కానుక" అని లోకేశ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 12 జనవరి 2025

# అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం

## లారీని ఢీకొట్టిన బస్సు...అక్కడికక్కడే ముగ్గురు మృతి



మహబూబ్‌నగర్, జనవరి 11: మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో శుక్రవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భూరెడ్డిపల్లి వద్ద జరిగిన ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందగా, మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ఓ ట్రావెల్స్ బస్సు లారీని ఢీకొట్టింది. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. రోడ్డుపై వేగంగా వెళ్తున్న కారు టైర్ బరస్ట్ కావడంతో డ్రైవర్ సడెన్ బ్రేక్ వేశాడు. అప్రమత్తమైన లారీ డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేశాడు. ఆ వెనకాల వస్తున్న బస్సు లారీని బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసుల విచారణలో తేలింది.

..................................................................

# సంక్రాంతి పండుగ దష్ట్యా ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, జనవరి 11 : సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే అదనపు రైళ్లను నడిపించేందుకు చర్యలు చేపట్టింది. 26 అదనపు రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. ఈ నెల 17వ తేదీ వరకు ఈ అదనపు రైళ్లు అందుబాటులో ఉండనున్నాయి. చర్లపల్లి నుంచి విశాఖకు, సికింద్రాబాద్ బెంగళూరు మధ్య అదనపు రైళ్లను నడపనున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లే ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని చర్లపల్లి – విశాఖ మధ్య జనసాధారణ్ అన్ రిజర్వుడ్ రైళ్లను నడుపుతోంది. చర్లపల్లి నుంచి విశాఖకు ఈనెల 11, 13, 16, 18, 20, 25 తేదీల్లో రైళ్లు అందుబాటులో ఉండనున్నాయి. చర్లపల్లిలో ఉదయం 10 గంటలకు బయల్దేరి విశాఖకు రాత్రి 10 గంటలకు చేరుకోనున్నాయి. విశాఖ నుంచి చర్లపల్లికి ఈ నెల 10, 12, 15, 17, 20, 25 తేదీల్లో రైళ్లు నడవనున్నాయి. విశాఖ నుంచి సాయంత్రం 6.20కి బయల్దేరి ఉదయం 8 గంటలకు చర్లపల్లికి చేరుకోనున్నాయి.

..................................................................

# ఏపీలో పండుగ వేళ.. వరుణుడి భయం

## పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం :వాతావరణం శాఖ హెచ్చరికలు




అమరావతి, జనవరి 11 : ఆంధ్రుల అతిపెద్ద పండుగైన సంక్రాంతికి వాతావరణశాఖ వర్షం హెచ్చరికలు జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో విస్తరించి ఉందని వెల్లడించింది. ఈ కారణంగా పలు జిల్లాలో వర్షాలు పడుతాయని తెలిపింది. ఆవర్తనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తర కోస్తాలో మరో రెండ్రోజులు పొడి వాతావరణం ఉండనుందని తెలిపింది, ఉపరితల ప్రభావం మరికొన్ని రోజులు కొనసాగితే, ఏపీలో చాలా చోట్ల మరో మూడు, నాలుగు రోజులు తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. దక్షిణ కోస్తా, రాయలసీమలోని పలు ప్రాంతాల్లోనూ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడతాయని స్పష్టం చేసింది. వైఎస్సార్, చిత్తూరు, తిరుప, నెల్లూరు, ప్రకాశం, అన్నమయ్య తదితర జిల్లాల్లో సైతం వర్షాలు కురవచ్చని వెల్లడించింది. తెలంగాణలో మాత్రం పొడి వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలో రాబోయే 5 రోజుల్లో ఉదయం పొగమంచు కురిసే అవకాశం ఉందని, రాబోయే 3 రోజుల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణంగా ఉంటాయని పేర్కొంది.

....................

# కోడి పందేలపై పోలీసుల దాడులు

అమరావతి, జనవరి 11: విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం రామవరంలో నిర్వహిస్తున్న కోడిపందెం శిబిరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గాజువాక మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య సహా పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 8 కోళ్లు, 20 కోడి కత్తులు, రూ. 2 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. కోడిపందెం నిర్వహణకు సంబంధించి పలువురి పాత్రపై విచారణ కొనసాగుతోందని పోలీసులు వివరించారు. సంక్రాంతి పండుగ సమయాల్లో కోడి పందెలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ఎక్కడైనా కోడిపందెలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

..................................................................

# టీటీడీ పాలకమండలి బాధ్యత వహించి పదవులకు రాజీనామాచేయాలి

## మాజీ ఎంపీ మార్గాని భరత్



అమరావతి, జనవరి 11: వైకుంఠ ఏకాదశి సందర్భంగా టోకెన్ల జారీ కేంద్రం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనకు టీటీడీ పాలకమండలి బాధ్యత వహించి పదవులకు రాజీనామా చేయాలని వైసీపీ నాయకుడు, మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండ్ చేశారు. శనివారం రాజమండ్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యంతోనే ఆరుగురు ప్రాణాలు కోల్పోయ్యారని , భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించలేదని ఆరోపించారు. టీటీడీ చైర్మన్, ఈవోల మధ్య సమన్వయ లోపం ఉందని స్పష్టంగా తెలుస్తుందని విమర్శించారు. చంద్రబాబు ప్రచార పిచ్చి వల్ల రాజమండ్రి పుష్కరాల్లో 29 మంది ప్రాణాలు కోల్పోయ్యారని పేర్కొన్నారు. వైఎస్ జగ్ హయాంలో ఏనాడు, ఎక్కడా కూడా ఇటువంటి సంఘటనలు జరుగలేదని స్పష్టం చేశారు. క్షమాపణ చెబితే ప్రాణాలు తిరిగి వస్తాయా అని టీటీడీ చైర్మన్ వ్యాఖ్యానించడం దారుణమని అన్నారు. తిరుపతి ఒక బ్లాక్ డేగా మిగిలిపోతుందని అన్నారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ ఈ ఘటనను సుమోటోగా తీసుకుని పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కోరారు. ఈ మొత్తం ఘటనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరిపించాలని అన్నారు.

# ఢిల్లీలో ముక్కోణపు సిరీస్..!

## ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల వేడి - ఆప్ ప్రతిష్టకు సవాల్ కానున్న ఎన్నికలు

## వరుసగా మూడోసారి విజయంతో హ్యాట్రిక్‌పై కన్ను - ప్రతిష్టగా తీసుకుని పోరాడుతున్న బిజెపి



న్యూఢిల్లీ,జనవరి11ఆంధ్ర ప్రగతి :
దేశరాజధానికి అసెంబ్లీగా ఉన్న ఢిల్లీ ఎన్నికలపై పట్టుకోసం బిజెపి ఎత్తులు వేస్తోంది. ఇప్పటి వరకు రెండు ఎన్నికల్లో వరుస విజయాలు సాధించిన ఆప్ మరోమారు గెలుపు ద్వారా హ్యాట్రిక్ కొట్టాలని చూస్తోంది. అయితే ఢిల్లీ లిక్కర్ స్కామ్ సహా అనేకమంది నేతలు అవినీతి కేసుల్లో ఇరుక్కుని జైలుకు వెళ్లడంతో ఆప్ ప్రతిష్ట కొంత మసకబారింది. మరోవైపు ఆప్‌కు చెందిన పలువురు నేతలు పార్టీని వీడారు. ఈ క్రమంలో ఆప్‌కు గతంలో ఉన్న ఛరిష్మా కనబడడం లేదు. అందువల్ల బిజెపి ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఫిబ్రవరిలో జరిగే ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిదన్నది ఆసక్తిగా మారింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రధానంగా ఢిల్లీ ఎన్నికలపైనే చర్చ నడుస్తోంది.. ఎందుకంటే దేశానికి రాజధానిగా ఉన్న ఢిల్లీలో ఏ పార్టీలో అధికారంలోకి వస్తుందోనని అంచనాలు వేసుకుంటున్నారు. అయితే ఢిల్లీలో ఎవరు గెలుస్తారో అటుంచితో అసలు ఢిల్లీ ఎన్నికలు ఎప్పుడు మొదలయ్యాయి.. మొదటిసారిగా ఎవరు అధికారంలోకి వస్తారు అనే విషయాలపై ఒక్కసారి వెనుక్కు వెళదాం.. ఢిల్లీ లెజిస్లేటివ్ అసెంబ్లీ మొదటిసారిగా మార్చి 7 1952న పార్ట్ సీ కింద ఏర్పాటైంది. దీనిని హెూంమంత్రి కట్జూ ప్రారంభించారు. అసెంబ్లీలో అప్పుడు 48 మంది సభ్యులు ఉన్నారు. ఢిల్లీ ప్రధాన కమిషనర్‌కు సలహాదారు పాత్రలో మంత్రుల మండలి ఉంది. అయినప్పటికీ చట్టాలు చేసే అధికారాలు కూడా దీనికి ఉన్నాయి. మొదటి మంత్రి మండలికి చౌదరి బ్రహ్మప్రకాష్ నాయకత్వం వహించారు. ఆయన ఢిల్లీకి మొదటి ముఖ్యమంత్రి కూడా. అయితే 1953 రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం 1956 ద్వారా రాజ్యాంగ సవరణకు దారితీసింది. ఇది నవంబర్ 1 1956 నుంచి ఆమలులోకి వచ్చింది. దీని అర్థం ఢిల్లీ ఇకపై పార్ట్ సీ రాష్ట్రం కాకుండా యూనియన్‌గా మార్చబడింది. భారత రాష్ట్రపతి ప్రత్యక్ష పరిపాలనలో పాలించబడింది. దీంతో అప్పటి వరకు ఉన్న శాసన సభ, మంత్రి మండలి కూడా ఒక్కసారిగా రద్దయ్యాయి. తదనంతరం ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ చట్టం 1957 అమల్లోకి వచ్చింది. అలాగే 1966లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ 56 మంది ఎన్నికై, ఐదుగురు నామినేట్ చేయబడిన సభ్యులుతో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌ను అధిపతిగా నియమించారు. అయితే కౌన్సిలుకు శాసన అధికారాలు మాత్రం లేకుండాపోయాయి. ఇలా 1990 వరకు కొనసాగుతూ వచ్చింది. మళ్లీ 1993 సంవత్సరంలో ఢిల్లీ 70 శాసన సభా శాసన సభ ఏర్పాటైంది. అయితే 1993 నుంచి 2008 జరిగిన నాలుగుసార్ల ఎన్నికల్లో ప్రజలు ఏకపక్ష తీర్పునిచ్చారు. ఒకసారి బీజేపీకి ఇస్తే, మిగిలిన మూడుసార్లు కాంగ్రెస్సుకు ఇచ్చారు. మొట్టమొదటిసారిగా 2013లో జరిగిన ఎన్నికల్లో హంగు వచ్చింది. ఇందులో బీజేకీ 32 సీట్లు వచ్చి అతిపెద్ద పార్టీగా అవతరించింది. అప్పటికి పార్టీ స్థాపించి ఒక ఏడాది మాత్రమే అయిన ఆమ్‌ఆద్మీ పార్టీ ఎన్నికల్లో పోటీ చేసి 28 స్థానాలను కైవశం చేసుకుంది. కేవలం 8 సీట్లకే పరిమితమైన కాంగ్రెస్ ఆప్ పార్టీకి మద్దతు ఇవ్వటంతో ఆప్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే అవినీతి నిరోధక ఎజెండాపై అధికారాన్ని జేజిక్కించుకున్న ఆప్ పార్టీ అవినీతిని దర్యాప్తు చేయటానికి స్వతంత్ర సంస్థను రూపొందించటానికి జన్‌లోక్‌పాల్ బిల్లును ఆమోదించటానికి ముందుకొచ్చింది. కానీ దాని పదవీకాలం రెండు నెలలలోపే ఉండటంతో ఆప్ జాతీయ కన్వీనర్, మొదటిసారి ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ లోక్‌పాల్ బిల్లును ఆమోదించడంలో విఫలమయ్యారు. దీంతో ఆయన రాజీనామా చేయడంతో మళ్లీ రాష్ట్రపతి పాలనలోకి వెళ్లింది. అయితే 2015 ఢిల్లీ ఎన్నికల్లో ఏకపక్ష ఫలితాలు వచ్చాయి. ఆప్ పార్టీ అఖండ విజయంతో తిరిగి అధికారంలోకి వచ్చింది. అసెంబ్లీలో సీట్లలో 67 సీట్లు మరియు అత్యధికంగా 54.34 ఓట్ల శాతం సాధించింది. బీజేపీ మూడు స్థానాలు రాగా కాంగ్రెస్ ఖాతా తెరవకుండాపోయింది. అధికారంలోకి వచ్చిన ఆప్‌పార్టీ మహిళలకు ఉచిత నీరు, విద్యుత్, ప్రజా రవాణా సహా అనేక సంక్షేమ పథకాలు అమలుతో ఆప్ పార్టీ 2020 మరోసారి భారీ మెజార్టీ విజయం సాధించింది. అయితే 2025 కంటే కొంచెం తక్కువగా 62 సీట్లు మాత్రమే వచ్చి 53.57 శాతం ఓట్ల శాతానికి సాధించింది. బీజేపీకి 8 స్థానాలు రాగా ఓట్లు శాతం 38.51 శాతానికి పెంచుకుంది. కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో కూడా ఖాతా తెరవకుండాపోయింది. అయితే 2025 ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనేది వీడని చిక్కుముడిగా మిగిలిపోయింది. ఎందుకుంటే ఇప్పుడు 2024 గత రెండేళ్లుగా ఆప్‌పార్టీకి అవినీతి మరకలు అంటుకొని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితోపాటు హెూమంత్రి కూడా జైలు ఊసలు లెక్కించారు. ఇంకా ఆ కేసుపై విచారణ కూడా నడుస్తునే ఉంది. అందుకే ఈ ఎన్నికలు ఆప్‌పార్టీకి చాలా కీలకంగా మారాయి. ఒకవేళ ఈ ఎన్నికల్లో ఓడిపోతే బీజేపీ నుంచి మరింత ఒత్తిడి పెరిగి ఇంకా అనేక కేసులు బనాయించే అవకాశం ఉంది. ఇక బీజేపీకి విషయానికొస్తే అసెంబ్లీ ఎన్నికలు జరిగిన సమయాల్లో కేవలం ఒకేసారి ఒక్కసారి అధికారంలోకి రావటం, ఢిల్లీ దేశ రాజధాని కావడం దానికి పరువు ప్రతిష్టకు సవాల్‌గా మారింది. అయితే కాంగ్రెస్ అధికారంలోకి రాకున్నా అటు ఆప్ పార్టీని, బీజేపీ ఓట్ల పరంగా ఏ మేరకు దెబ్బతిస్తుందో వేచి చూడాలి. అయితే 2024 జరిగిన లోక్‌సభ ఫలితాలను బట్టి చూస్తే 52 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ ఆధిక్యంలో ఉండగా, 10 స్థానాల్లోనే ఆప్‌పార్టీ ఆధిక్యత కనపిస్తుంది. 8 స్థానాల్లో మాత్రం కాంగ్రెస్ బలంగా కనిపిస్తున్నట్లు ఫలితాలు వచ్చాయి. మరీ వచ్చేనెల 5న జరిగే ఎన్నికల్లో ఢిల్లీ పీఠం ఎవరిని వరిస్తుందో వేచిచూడాల్సిందే..?

# ఏపీకి భారీగా పెట్టుబడులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం..

## ఓర్వకల్లులో రూ.14వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూ పూర్తి.. :రాష్ట్ర మంత్రి టీజీ భరత్



కర్నూలు జనవరి11ఆంధ్ర ప్రగతి :
కర్నూలు జిల్లా ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులో రూ. 14 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం కుదిరిందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. సెమీకండక్టర్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు జపాన్ కు చెందిన యిటోయే మైక్రో టెక్నాలజీ కార్పొరేషన్, ఇండియాకు చెందిన హైడ్రైస్ గ్రూప్, బి.ఎన్ గ్రూప్‌లు కలిసి రాష్ట్ర ప్రభుత్వంతో హైదరాబాదులో మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎం.ఓ.యూ కుదుర్చుకున్నట్లు మంత్రి టీజీ భరత్ చెప్పారు. అమరావతిలో గత నెలలో మంత్రి నారా లోకేష్‌తో కంపెనీ ప్రతినిధులు సమావేశమై పెట్టుబడులు పెట్టే విషయంపై చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు. రూ. 14వేల కోట్ల ఈ భారీ సెమీ కండక్టర్ పరిశ్రమ ఇండియాలో మొదటిసారిగా మన రాష్ట్రంలో ఏర్పాటుకానుందన్నారు. సీఎం చంద్రబాబు బ్రాండ్‌తో, మంత్రి నారా లోకేష్ కృషితో రాష్ట్రానికి ఈ ప్రాజెక్టును తీసుకొచ్చామని మంత్రి భరత్ అన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో పెట్టబోయే ఈ భారీ సెమీ కండక్టర్ ప్రాజెక్టును రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేసే దిశలో ముందుకు వెళుతున్నామన్నారు. ఈ ప్రాజెక్టు రావడంతో పాటు మరిన్ని పరిశ్రమలు ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్‌కు రానున్నాయన్నారు. ఈ సెమీ కండక్టర్ పరిశ్రమ వల్ల వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కనున్నాయని తెలిపారు. రాయలసీమలోని ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ పెట్టుబడులకు ఎంతో అనుకూలమైన ప్రాంతమన్నారు. మంత్రి నారా లోకేష్ దూరదృష్టితోనే ఈ భారీ ప్రాజెక్టు తీసుకురావడం సాధ్యమైందన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల పారిశ్రామిక అభివృద్ధిని పెంచడమే కాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు ఒక్కొక్కటిగా అడుగులు పడుతున్నాయన్నారు.

# మినీ గోకులాలతో రైతులకు ఆర్థిక భరోసా: మంత్రి నాదెండ్ల

### తెనాలి నియోజకవర్గంలో మంత్రి నాదెండ్ల పర్యటన

### అత్తోట గ్రామంలో నిర్మించిన మినీ గోకులం షెడ్ల ప్రారంభోత్సవం

### పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల ప్రారంభం

తెనాలిజనవరి11ఆంధ్ర ప్రగతి :
నియోజకవర్గంలోని కొల్లిపర మండలం అత్తోట గ్రామంలో నూతనంగా నిర్మించిన మినీ గోకులం షెడ్లను మంత్రి నాదెండ్ల మనోహర్ ఈరోజు ఉదయం ప్రారంభించారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈ మినీ గోకులం షెడ్లను నిర్మించారు. అలాగే పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమాలను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల పశువులకు గ్రాసం వేసి కొంతసేపు వాటితో గడిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నేడు మినీ గోకులం షెడ్లను ప్రారంభించామని తెలిపారు. మినీ గోకులాలతో రైతులకు ఆర్థిక బాసట, ఉపాధి లభిస్తుందని అన్నారు. ఈ పథకంలో రైతులు 10% ఏర్పాటు చేసుకుంటే, ప్రభుత్వం 90% సబ్సిడీ అందిస్తోందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని నాదెండ్ల తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో గుంతలు పూడ్చే పనులు కూడా నిర్వహించలేని పరిస్థితి ఉండేదని విమర్శించారు. డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గత ఏడాది పల్లెల్లో రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెనాలి నియోజకవర్గం లో గ్రామీణ రహదారుల నిర్మాణం కోసం మరో 25 కోట్ల రూపాయలు కేటాయించిన విషయాన్ని మంత్రి తెలిపారు. ఇక, మంత్రి నాదెండ్ల అత్తోట గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు భోగి పండ్లు పోసి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# దూసుకుపోతున్న గేమ్ ఛేంజర్

## మొదటిరోజే రూ.186 కోట్లకు పైగా వసూళ్లు




రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రంలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్‌లో నటించి అలరించాడు. అయితే ఈ సినిమా తొలిరోజే రికార్డు కలెక్షన్లు అందుకుంది. మొదటిరోజు ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా రూ.186 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ ఫీట్ సాధించిన టాప్ టెన్ ఇండియన్ సినిమాలలో గేమ్ ఛేంజర్ కూడా నిలిచింది. ఇక మొదటి రోజు అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రాలు చూసుకుంటే.. అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 ది రూల్ చిత్రం మొదటి స్థానంలో ఉంది. ఈ చిత్రం ఫస్ట్ రోజు రూ.294 కోట్ల వసూళ్లను రాబట్టింది. పుష్ప తర్వాత రాజమౌళి ఆర్ఆర్ఆర్ (రూ.223 కోట్లు), బాహుబలి 2(రూ.214 కోట్లు) చిత్రాలు ఉన్నాయి.

# బాధలోనూ ఫన్ ఉంటుంది : సమంత

టాలీవుడ్ హీరోయిన్ సమంత.. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుందనే విషయం అందరికీ తెలిసిందే. తనకు సంతోషం కలిగినా, బాధ కలిగినా.. ప్రతీ విషయాన్ని ఆమె తన అభిమానులతో సోషల్ మీడియాలో పంచుకుంటుంది. అలానే తాజాగా సమంత సోషల్ మీడియాలో పోస్టు చేసింది. ఇటీవల తాను చికెన్ గున్యా వ్యాధి బారిన పడినట్లు సమంత తెలిపింది. అయితే ప్రస్తుతం ఆ వ్యాధి నుంచి కోలుకుంటున్నట్టు ఆమె వెల్లడించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ జిమ్‌లో వర్కౌట్స్ చేస్తున్న ఓ వీడియోను సమంత్ షేర్ చేసింది. చికెన్ గున్యా వల్ల వచ్చిన కీళ్లనొప్పులు నుంచి కోలుకోవడం అనేది చాలా ఫన్‌గా ఉంటుందంటూ ఆ బ్యూటీ రాసుకొచ్చారు. సమంత త్వరగా కోలుకోవాలంటూ ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. గతంలో సమంత మయోసైటిస్ అనే వ్యాధి బారిన పడిన సంగతి తెలిసిందే. ఖుషి మూవీ టైమ్‌లో తాను ఈ వ్యాధి బారిన పడినట్లు ఆమె తెలిపింది. అప్పట్నుంచి తన ఆరోగ్యం క్షీణించిందని చెప్పింది. మయోసైటిస్ చికిత్స కోసం మెడిసిన్స్, ఆయుర్వేదం, భూటాన్‌లో ప్రకృతి వైద్యం ఇలా రకరకాల పద్ధతుల్ని సమంత ప్రయత్నించింది.



# సౌత్ వాళ్లు ఆ పనైనా మానిస్తేరు కానీ.. సినిమాలు చూడటం మానరు : రాశిఖన్నా



'ది సబర్మతి రిపోర్ట్' సినిమాతో ఇటీవల సూపర్ హిట్ అందుకుంది నటి రాశి ఖన్నా. ఒకప్పుడు టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేసిన ఈ భామ ప్రస్తుతం బాలీవుడ్‌కి షిఫ్ట్ అయిన విషయం తెలిసిందే. షాహిద్ కపూర్ నటించిన ఫర్జీతో పాటు విక్రాంత్ మస్సే 'ది సబర్మతి రిపోర్ట్' చిత్రాలతో మంచి హిట్లు అందుకుంది. ప్రస్తుతం తెలుగులో సిద్ధు జొన్నలగడ్డ నటిస్తున్న తెలుసుకదా సినిమాతో పాటు తమిళంలో అగాథియా అనే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో నటిస్తుంది ఈ భామ. అయితే ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న ఈ అమ్మడు సౌత్ సినిమా అభిమానులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాశి మాట్లాడుతూ.. దక్షిణాదిలో సినిమా అభిమానులు ఎక్కువ అక్కడ హీరోలని దేవుడి లాగా కోలుస్తారు. సినిమా విడుదల అప్పుడు పండుగల భావిస్తారు. అందుకే సౌత్‌లో ప్రేక్షకులు తిండి అయిన మానేస్తారు ఏమో కానీ సినిమాలు చూడడం మాత్రం ఆపారు. అదే నార్త్‌లో ప్రజలు సినిమాలు పక్కన పెట్టి మిగతా వాటికి ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తారు. ఆ తర్వాత సినిమాలు చూస్తారు అంటూ రాశి ఖన్నా చెప్పుకోచ్చింది.


# తెలంగాణ ప్రజలకు దిల్‌రాజ్ క్షమాపణలు



ప్రముఖ నిర్మాత, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు తెలంగాణ ప్రజలకు క్షమాపణలు తెలిపాడు. తనకు తెలంగాణ కల్చర్ అంటే ఇష్టమని అందుకు మన దావత్‌ల గురించి చెబుతూ తెల్ల కల్లు, మటన్ అని ప్రస్తావించినట్లు దిల్ రాజు వివరణ ఇచ్చాడు. ఈ సందర్భంగా ఒక వీడియో విడుదల చేశాడు. దిల్ రాజు నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం సంక్రాంతికి వస్తున్నాం. వెంకటేశ్ కథానాయకుడిగా వస్తున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. అనిల్ రావిపూడి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే మూవీ విడుదల సందర్భంగా దిల్ రాజు హోం టౌన్ అయిన నిజామాబాద్‌లో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు మేకర్స్. అయితే ఈ వేడుకలో దిల్ రాజు మాట్లాడుతూ.. ఆంధ్రాలో సినిమాకు ఓ వైబ్ ఇస్తారు. మన దగ్గర (తెలంగాణలో) కల్లు, మటన్ కు వైబ్ ఇస్తాం. చలికాలం చెట్లలోకి పోయి కల్లు తాగుదాం అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అయితే దిల్ రాజు చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారడంతో పాటు తెలంగాణ ప్రజలంటే తాగుబోతులా అంటూ దిల్ రాజు అనడం కరెక్ట్ కాదని ఈ విషయంలో దిల్ రాజు వెంటనే క్షమాపణలు చెప్పాలని ప్రజలు కోరుతున్నారు.అయితే తాను చేసిన వ్యాఖ్యలపై దిల్ రాజు తెలంగాణ ప్రజలకు క్షమాపణలు తెలిపాడు. అందరికీ నమస్కారం మొన్న ఈ మధ్య నిజామాబాదులో మేము సంక్రాంతికి వస్తున్నాం ఈవెంట్ చేయడం జరిగింది అది నిజామాబాద్ పట్టణంలో ఫస్ట్ టైం ఇంతకు ముందు ఎప్పుడు మన దగ్గర సినిమా ఈవెంట్స్ పెద్దగా జరగవు. ఒకసారి ఫిదా సక్సెస్ మీట్ ఒకటి పెట్టాం మళ్లీ ఇప్పుడు సంక్రాంతికి వస్తున్నాం చేశాం. అంటే నిజామాబాద్‌తో నాకున్న అనుబంధం అలాంటిది నిజామాబాద్ జిల్లా వాసిగా అక్కడ ఈ సినిమా ఈవెంట్ చేయాలని చేశాను. అయితే ఆ ఈవెంట్‌లో నేను మన కల్చర్‌లో ఉండే మన దావత్ గురించి మటన్ అలాగే తెల్ల కల్లు గురించి సంబోధించాను. అయితే ఈ వ్యాఖ్యలు వివాదాస్పదం అవుతాయి అని అనుకోలేదు. తెలంగాణ మన కల్చర్ మన దావత్‌ని నేను మిస్ అవుతున్నాను. అందుకే అలా చెప్పాను అని పేర్కొన్నాడు.

# ఆర్.మాధవన్ ప్రధాన పాత్రలో

## 'హిసాబ్ బరాబర్'... ట్రైలర్ విడుదల




ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 నుంచి మరో ఆసక్తికరమైన సినిమా రానుంది. అదే 'హిసాబ్ బరాబర్'. విలక్షణ నటుడు ఆర్.మాధవన్ ఇందులో ప్రధాన పాత్రలో నటించగా నీల్ నితిన్, కీర్తి కుల్హారి ఇతర పాత్రల్లో మెప్పించనున్నారు. జీ5లో జనవరి 24 నుంచి తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ప్రీమియర్‌కు సిద్ధమైందీ చిత్రం. ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే.. ఓ బ్యాంక్ చేసే చిన్న పొరపాటు ఓ వ్యక్తి జీవితాన్ని తలక్రిందులు చేస్తే..అతనెలా స్పందించాడు... న్యాయం కోసం అతను ఎలాంటి పోరాటం చేశాడనే కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది. డ్రామా, కామెడీ, సామాజిక అంశాలతో.. అశ్విన్ ధీర్ దర్శకత్వంలో జియో స్టూడియోస్, ఎస్?పి సినీకార్ప్ ఈ చిత్రాన్ని నిర్మించాయి.రైల్వే డిపార్ట్‌మెంట్‌లో చిరు ఉద్యోగి అయిన రాధే మోహన్ శర్మ పాత్రలో మాధవన్ మనకు ఇందులో కనిపిస్తారు. ఆయన ఓసారి తన బ్యాంక్ ఖాతాలో చిన్న తేడాని గుర్తించి బ్యాంకు అధికారులను ప్రశ్నిస్తాడు. దాని గురించి ఆరా తీయగా అదొక పెద్ద ఆర్థికమైన మోసమని తెలుస్తుంది. దాని చుట్టు ఉన్న మోసం, అవినీతి వంటి వాటిని సదరు టికెట్ కలెక్టర్ గుర్తిస్తాడు. ఈ క్రమంలో తను ఆ బ్యాంక్ హెడ్ మిక్కీ మెహతా (నీల్ నితిన్) వంటి పెద్ద వ్యక్తితో పోరాటం చేయాల్సి వస్తుంది. ఊహించని మలుపులతో సాగే ఈ కథలో రాధే మోహన్ అనే సామాన్యుడు అవినీతితో వ్యవస్థీకృతమైన సమస్య నుంచి ఎలా ఎదుర్కొంటాడు.. దాన్నుంచి సురక్షితంగా ఎలా బయట పడతాడు? అనే విషయాలను తెరపై చూడాల్సిందే.హీరో ఆర్.మాధవన్ మాట్లాడుతూ "జీ5తో నేను చేసిన తొలి సినిమా ఇది. ఇలాంటి ఓ సినిమాలో భాగం కావటం అనేది యాక్టర్‌గా నాకెంతో సంతోషంగా ఉంది. సామాన్యుడైన రాధే మోహన్ శర్మ పాత్రలో నటించటాన్ని ఎంజాయ్ చేశాను. ఈ పాత్ర నాకు ఛాలెంజింగ్‌గా అనిపించింది. మనలో ఉండే కామన్ మ్యాన్ అవినీతికి వ్యతిరేకంగా ఎలా పోరాటం చేశాడనేదే కథ. మూవీ అందరికీ నచ్చుతుంది. ఇలాంటి వాస్తవ కథనాలతో సినిమాలు మరిన్ని రావాలని కోరుకుంటున్నాను" అన్నారు. దర్శకుడు అశ్విన్ ధీర్ మాట్లాడుతూ "సమాజంలోని అవినీతి, మోసాలను ఓ సామాన్యుడు ఎలా ఎదుర్కొన్నాడనే కథాంశంతో రూపొందిన'హిసాబ్ బరాబర్' అందరినీ ఆలోచింపజేసే చిత్రం. సామాజిక అంశాలతో పాటు ప్రేక్షకులకు కావాల్సిన డ్రామా, కామెడీ, ఎమోషన్స్ అన్నీ ఉంటాయి. మాధవన్, నీల్ నితిన్, కీర్తి కుల్హారి వంటి వారు తమదైన నటనతో మెప్పిస్తారు. జనవరి 24న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది" అన్నారు.

# ఆ ఊరి అమ్మాయితోనే ప్రభాస్ పెళ్లి?

## ఆసక్తిగా మారిన రాంచరణ్ కామెంట్



టాలీవుడ్‌లో మోస్ట్ ఎలిజబుల్ బ్యాచిలర్ ఎవరైనా ఉన్నారంటే.. అది మన డార్లింగ్ రెబల్ స్టార్ ప్రభాస్ మాత్రమే. ఆయన పెళ్లి కోసం ఒక్క తెలుగు రాష్ట్రాలే కాదు.. దేశమంతా ఎదురుచూస్తోంది. ప్రపంచంలోని ఫ్యాన్స్ కూడా ప్రభాస్ పెళ్లి ఎప్పుడా అని ఎదురుచూస్తున్నారు. అయితే ఇండస్ట్రీలో ఉన్న హీరోయిన్‌ను రెబల్ స్టార్ పెళ్లాడుతారని అనేక వార్తలు వచ్చాయి. కానీ ఇప్పటి వరకు అలాందేమీ జరగలేదు. ఓ రెండేండ్ల క్రితం భీమవరానికి చెందిన రాజుల అమ్మాయిని పెళ్లాడుతారని వార్తలు షికారు చేశాయి. ఈ వార్తలు కూడా గాసిప్‌గానే మిగిలిపోయాయి. ఇప్పుడు మళ్లీ ప్రభాస్ పెళ్లిపై వార్తలు షికారు చేస్తున్నాయి. ప్రభాస్ పెళ్లిపై మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హింట్ చేశారు. 'గేమ్ ఛేంజర్' సినిమా ప్రమోషన్స్ కోసం గ్లోబల్ స్టార్ రామ్ చరణ్.. బాలకృష్ణ 'అన్ స్టాపబుల్' షోలో ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. బాలయ్య.. ప్రభాస్ పెళ్లి గురించి ప్రస్తావన తీసుకురాగా ప్రభాస్ ఫ్యాన్స్‌కు తీపి కబురు అందించారు. అవును.. షోలో ప్రభాస్ ఏ ఊరి అమ్మాయిని పెళ్లి చేసుకోనున్నాడో చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. ఆ అమ్మాయి ఎవరో కాదు.. పదహారు అణాల తెలుగు అమ్మాయి. పశ్చిమ గోదావరి జిల్లా గణపవరంకు చెందిన అమ్మాయిని ప్రభాస్ పెళ్లాడబోతున్నట్లు చరణ్ వెల్లడించినట్లు సమాచారం. దీంతో ఈ వార్తలు సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతున్నాయి. కాగా, ప్రభాస్ ఫ్యాన్స్ ఈ వార్త నిజం కావాలని గట్టిగా కోరుకుంటున్నారు. త్వరలోనే ప్రభాస్‌ను పెళ్లిపీటలపై చూడాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.